నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
మంగళవారం అక్టోబర్ 22, 2024

ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర విధానాలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-ములుగు

ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం రెండవసారి అధికా రంలోకి వచ్చి సంస్కరణలను వేగవంతం చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా జెమిలి ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనే ప్రాతిపదికన అని పేర్కొంటూ ఒకే భాష అది హిందీ భాషని దేశవ్యాప్తంగా బలవంతంగా ఇతర రాష్ట్రాలపై రుద్దుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దామాషా పద్ధతి ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరలు రోజు పెరిగిపోతుంటే నియంత్రలేకుండా బ్లాక్ మార్కెట్ ను అరికట్టకుండా బడా వ్యాపారులకు అనుకూలంగా అదానీకి దేశ బడ్జెట్‌ను దోచిపెడుతున్నారని పేర్కొన్నారు. మహిళపై అత్యాచారాలు జరుగుతుంటే దోషులకు శిక్షలు పడకుండా కేసులు చేయడం వల్ల మహిళపై లైంగిక దాడులు ఇంకా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దోషులకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి గఫూర్ పాషా, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, పొదిలి చిట్టిబాబు జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్ మండల నాయకులు అల్వాల ఐలయ్య,కడారి నాగరాజు, కొర్ర రాజు, గుండెబోయిన రవి గౌడ్, రత్నం ప్రవీణ్, ఎండి సద్దాం హుస్సేన్, జన్ను దేవేందర్, తోకల రవి, మంచాల కవిత ,రాజేశ్వరి, పిట్టల అరుణ్, అంబాల మురళి, తదితరులు పాల్గొన్నారు.




పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీ యం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మ రణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భం గా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 241మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద, ప్రావీణ్య, కర్నల్ రవికుమార్ రవి,డిసిపిలు షేక్ ,సలీమా రవీందర్ తో పాటు అదనపు ఏ.సి.పిలు, ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్ఐలు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు వుంచి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్' చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసులు అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగతి కళాబందం సభ్యులు పాల్గొని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.




ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్‌లో గ్రీవెన్స్ అనంతరం వివిధ విభాగాల అధికారులతో కమిషనర్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై టిపిఎస్‌ల వారీగా ఇప్పటివరకు పరిశీలన సమీ క్షించారు.టిపిఎస్ లు వారి పరిధి లోగల వార్డ్ ఆఫీసర్లకు చెందిన రోజువారీ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన లక్ష్యాన్ని చేరుకోవాలని, ప్రతిరోజు ఒక్కో వార్డు ఆఫీసర్ ప్రతి రోజు 20దరఖాస్తులను మొత్తంగా ఒక టిపిఎస్ రోజు 120 దరఖాస్తుల పరిశీలన లక్ష్యంగా పని చేయాలని, వారికి కేటాయించిన వార్డు ఆఫీసర్ లతో సమన్వ యం చేసుకుంటూ పరిశీలనలో వేగం పెంచాలని సూచించారు. భువన్ అప్ ద్వారా సమాచార నమోదుపై ఇప్పటివరకు పూర్తి చేసిన సమాచా రాన్ని రెవెన్యూ ఆఫీసర్ల (ఆర్ ఓ)వారిగా సమా చార నమోదు పై సమీక్షించిన కమిషనర్ ఆర్ఓ లు ఆర్ఐల వారీగా సమీక్షించి భువన్ ఆప్‌లో సమాచారం నమోదు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి, ఎస్ఈ ప్రవీణ్, చంద్ర, సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి పాల్గొన్నారు.



పర్మిషన్ లేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి

నవతెలంగాణ-ములుగు




ములుగు జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పర్మిషన్ లేకుండా నడుపుతున్నారని, వీటిపై జిల్లా విద్యాశాఖ అధికారి చేస్తున్న నిర్లక్ష్యంపై అధికారులు వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా నడుపుతుంటే జిల్లా విద్యాశాఖ అధికారి ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలో కనీసం బాత్రూములు, ఫ్యాన్లు కనీస మౌలిక సదుపాయాలు లేక వారి ఇష్టం వచ్చినట్టు నడుపుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. పర్మిషన్ లేని పాఠశాలలపై వెంటనే విచారణ జరిపి ఆయా పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బైరేష్, స్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు.

రూ.240కోట్ల విడుదలలో తీవ్ర జాప్యం

బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ భారీగా పెండింగ్
ఫీజు కడితేనే సర్టిఫికెట్లు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీసీ విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయడంలో గత ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు తీవ్ర జాప్యం జరిగింది. 2021-22నుండి నేటి వరకు నిధుల విడుదలలో తీవ్ర ఆలస్యం చేయడంతో బీసీ విద్యార్థులు పడిగాపులు పడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో హన్మకొండ జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా వుంది. ఈ జిల్లాలోనే అత్యధిక విద్యా సంస్థలున్నాయి. ఈ జిల్లాలోనే ప్రతియేటా సుమారు రూ.80కోట్లు నిధులు బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులను విడుదల చేయాల్సి వుంది. ప్రతిసారి బడ్జెట్‌లో క్వార్టర్ లెవల్‌కు గాను నిధులను విడుదల చేస్తారు. ప్రతి ఏడాది హన్మకొండ జిల్లాలో బీసీ విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్‌కుగాను సుమారు రూ.50 కోట్లు ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులకు, రూ.30కోట్లు నాన్ ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులకు ఇవ్వాల్సి వుంటుంది.



గత మూడేళ్లలో రెండేళ్ల పాటు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోగా, గత ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోవడం గమనార్హం. దీంతో కాలేజీల యాజమాన్యాలు బలవంతంగా వంద శాతం ఫీజులను కోర్సులు పూర్తి చేసిన విద్యార్థుల నుండి వసూలు చేసి సర్టిఫికెట్లు ఇస్తున్నాయి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా ఫీజులు వసూలు చేయొద్దని సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించినా సర్కార్ ఆదేశాలను యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు.

రూ.65.48 కోట్ల ప్రతిపాదనలు :
ఇప్పటి వరకు రూ.65.48 కోట్లకు మాత్రమే అధికారులు ప్రతి పాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపామని, త్వరలో నిధులు వస్తాయని బీసీ సంక్షేమ శాఖ హన్మకొండ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ రాం రెడ్డి 'నవతెలంగాణ'కు తెలిపారు. ప్రతి మూడు నెలలకు నిధులను విడుదల చేస్తారని చెప్పారు.

మూడేళ్లలో రూ.240 కోట్లు..

గత మూడేళ్లుగా హన్మకొండ జిల్లాలో రూ.240కోట్ల మేరకు బీసీ విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంట్‌కు నిధులు రావాల్సి వుంది. జిల్లాలో 85వేల 635 మంది విద్యార్థులు ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులు చెల్లించాల్సి వుంది. ఇంటర్, పీజి విద్యనభ్యసిస్తున్న 41వేల996మంది విద్యార్థులకు ఎంటిఆర్ నిధులు రూ.2.88 కోట్లు రావాల్సి వుంది.

ఆర్‌టిఎఫ్‌కు సంబంధించి జిల్లాలోని 215డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కాలేజీలకు 9,941మంది విద్యార్థులకు గాను రూ.42.11కోట్లు ప్రొఫెషనల్ కోర్సులను చదువుతున్న బిసి విద్యార్థులకు రూ.32వేల238కోట్లు, నాన్ ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు రూ.11.85 కోట్లను విడుదల చేయాల్సి వుంది. ఇవే కాకుండా ఇబిసి కేటగిరీకి సంబంధించి 1,510 మంది విద్యార్థులు ప్రొఫెషనల్ కోర్సు లు చదివే వారికి రూ.6.97 కోట్లు, 950మంది విద్యార్థులు నాన్ ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు రూ.11.85 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది.

ఫీజు కడితేనే సర్టిఫికెట్లు

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలన్నీ ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులు గత మూడేళ్లుగా రాకపోవడంతో డిగ్రీ, పీజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు 100శాతం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, కాకతీయ డిగ్రీ కాలేజీ, పింగిళి కాలేజీ, ప్రైవేటుకు చెందిన వాగ్దేవి, మాస్టర్జీ కాలేజీలలో ఈ పరిస్థితి నెలకొంది.



కాలేజీలపై చర్యలు తీసుకోవాలి : మంద శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి)

ప్రభుత్వ ప్రైవేటు కాలేజీల్లో ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులు ఇవ్వడం లేదని, విద్యార్థులు వంద శాతం ఫీజు కడితేనే యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇస్తున్నాయి. ఈ విషయంలో యాజమాన్యాలను నిలదీసినా ప్రయోజనం ఉండడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ప్రకటన చేసినా కాలేజీల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. సత్వరమే అధికారులు, ప్రభుత్వం జోక్యం చేసుకొని ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలి. నిధుల విడుదలలో జాప్యం జరిగినా, విద్యార్థుల నుండి బలవంతంగా ఫీజులు వసూలు చేయకుండా నిరోధించాలి. ఎలాంటి ఫీజులు తీసుకోకుండానే సర్టిఫికెట్లు ఇచ్చేలా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ కాశిబుగ్గ

రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ రైతులు తమ పంట ఉత్పత్తులలో నాణ్యత పాటించి మద్దతు ధర పొందాలన్నారు. దళారును నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవాలన్నారు. అనంతరం మార్కెట్ ప్రధాన కార్యాలయంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల, మార్కెట్ అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో మంత్రి సురేఖ సమావేశమయ్యారు. కాగా మొదటిసారి ఏనుమాముల మార్కెట్‌కు వచ్చిన మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లను మార్కెట్ కార్యదర్శి పోలేపాక నిర్మల పూలేబొకే అందించి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి సిసిఐ జనరల్ మేనేజర్ అర్జున్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య,



కాంగ్రెస్ నాయకులు ఎండి అయుబ్, గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్,, చిలువేరు శ్రీనివాస్, సయ్యద్ ఇంతియాజ్, దాసరి రాజేష్ పాల్గొన్నారు.

కాటమయ్య రక్షణ కవచ కిట్లు పంపిణీ చేసిన మంత్రి

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాటమయ్య రక్షణ కవచ కిట్ల పంపిణీ కార్యక్రమానికి అటవీ దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 116మంది గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కార్పొరేటర్లు పోశాల పద్మ, భోగి సువర్ణ సురేష్, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, గౌడ సంఘం నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మార్కెట్ కార్మికులకు పని కల్పించాలని వినతి

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లోని కార్మికు లకు పని కల్పించాలని వ్యవసాయ మార్కెట్ కార్మిక సంఘాల సమైక్య నాయకులు సోమవారం మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ గ్రేన్ మార్కెట్ గుమస్తాల సంఘం అధ్యక్షుడు ఇనుముల మల్లేశం మాట్లాడుతూ మార్కెట్‌కు రైతులు తీసుకు వచ్చిన ప్రతి బస్తాలను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొనుగోళ్లు జరిపించడం ద్వారా అనేక సంవత్స రాలుగా మార్కెట్ నే నమ్ముకొని జీవిస్తున్న సుమారు ఐదువేల మంది కార్మికులు, గుమస్తాలు, దాడువాయిలు, హమాలీ కార్మికులు, ట్రాన్స్పోర్ట్ దారులు, దిగుమతి, లోడింగ్ తదితర కార్మికులకు పని దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల సమైక్య ప్రతినిధులు సుంచు కనకయ్య గొంగళ్ల ఐలయ్య, గంధం సుధాకర్, మిడిదొడ్డి గజేందర్, పుప్పాల రాజేందర్, యాకయ్య, అంబి రాజు, యాకూబ్, శ్రీను, దేవేందర్ పాల్గొన్నారు.

తేమ 18శాతంగా నిర్ణయించి కొనుగోలు చేయాలని వినతి

పత్తిలో తేమ 18శాతం గా నిర్ణయించి సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ కోరారు. రైతు సంఘం నాయకులు మంత్రి కొండా సురేఖను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులు పత్తికి మద్దతు ధర క్వింటల్ కు రూ. 7525 ప్రకటించినప్పటికీ తేమ 12శాతం లోపు ఉంటేనే పత్తిని కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. మార్కెట్‌లోని ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల రైతులు క్వింటాకు వెయ్యి నుండి రెండు వేల వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సమయపాలన పాటించని వార్డెన్లపై చర్యలు చేపట్టాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిరిపల్లి జీవన్

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పలు వసతి గృహాల్లో సమయ పాలన పాటించని వారె డ్లపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని ఎస్ ఎఫ్ఐ ములుగు జిల్లా అధ్య క్షులు సిరిపల్లి జీవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో వసతి గృహా ల్లో ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే చేశారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ సర్వేలో మండలంలోని వార్డెన్లు రెగ్యులర్‌గా రావడం లేదని, హాస్టల్లో అనేక సమస్యలు తాగునీరు, ఫ్యాన్లు, బాత్రూములు, మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఆరోపించారు. రాత్రి సమయంలో విద్యా ర్థులు ఇష్టానుసారంగ తిరుగుతున్నారని, వార్డెలు పట్టించుకోవడంలేదన్నారు. విధులకు రెగ్యులర్‌గా రాని వార్డెన్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించడమే లక్ష్యం

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

సిఆర్ఆర్, ఎంఆర్ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-తాడ్వాయి

మారుమూల గ్రామీణ ప్రాంతాలకు టాప్రోడ్డు రవాణా సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మండలంలో విస్తతంగా పర్యటించి పలు, అభివద్ధి పనులకు, రోడ్లకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. కాటాపూర్ పిఆర్ రహదారి నుండి దామెరవాయి వరకు 60లక్షల నిధులతో, జడ్పీ రోడ్డు నుండి భూపతిపూర్ రోడ్ వరకు 44 లక్షలు, కాటాపూర్ రోడ్డు నుండి భూపతిపూర్ వరకు 55 లక్షల నిధులు, కాటాపూర్ రోడ్డు నుండి జగ్గారం మీదుగా పంబాపూర్ వరకు కోటి 41 లక్షలు నిధులతో, కాటాపూర్ ఎక్స్ రోడ్డు నుండి బస్టాండ్ వరకు 64 లక్షల నిధులతో ప్రత్యేక రహదారి మరమ్మతులు, మేడారంలో శివరాం సాగర్ మీదుగా ఆర్ అండ్ బి రోడ్డు నుండి మేడారం వరకు 2 కోట్ల 75 లక్షల నిధులతో, స్థూపం (కమాన్) నుండి సారమ్మ ఆలయం వరకు రెండు కోట్ల నిధులతో, స్థూపం నుండి ఊరట్టం వరకు రెండు కోట్ల నిధులతో, ఆర్ అండ్ బి రోడ్డు నుండి కాలపల్లి వరకు 2 కోట్ల 50 లక్షలు నిధులు ప్రత్యేక రహదారి మరమ్మతులు పలు రోడ్ల రవాణా గురించి మంత్రి సీతక్క ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టిఎస్, పంచాయతీరాజ్ అజయ్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షులు అశోక్, మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, నాయకులు పాక సాంబయ్య, అరేం లచ్చు పటేల్, ఇర్ప సునీల్ దొర, ముజాఫర్ హుస్సేన్, మద్దూరు రాములు, పులి నర్సయ్య గౌడ్, పులి రవి గౌడ్, మద్దూరి రాజు, వెంకన్న, నేతాజీ, కోటే నరసింహులు, ఇప్ప నాగేశ్వరరావు, శ్రీను, చర్ప రవీందర్, పీరిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సోమవారం కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి, మండల వ్యాప్తంగా 35మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ తోట రవీందర్, డిఎస్పి ఎన్ రవీందర్, ఎమ్మార్ఐ సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మేడారం ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ అరెం లచ్చు పటేల్, మాజీ సర్పంచ్ లు ఇర్ప సునీల్ దొర, మాజీ మండలాధ్యక్షులు బండారు చంద్రయ్య, మంద్రాతి రాజశ్రీ, నాయకులు నునావత్ శ్రీను పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండలంలోని చల్వాయి, పసర, దుంపలగూడెం, ఎల్బీనగర్, ముద్దుల గూడెం కర్లపల్లి పాపయ్యపల్లి గ్రామాలకు సంబంధించిన పలు రహదారుల నిర్మాణానికి సోమవారం గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విస్తృతంగా శంకుస్థాపన కార్య క్రమాలు నిర్వహించారు. ముందుగా చల్వాయి నేషనల్ హైవే నుండి లక్నవరం చెరువు వరకు వయ బుసాపురం గ్రామం ద్వారా మూడు కోట్ల 60 లక్షల రూపాయల రహదారి మరమ్మతు పనుల శిలాఫలకాన్ని మంత్రి సీతక్క ఆవి ష్కరించారు. అనంతరం గోవిందరావుపేట జాతీయ రహదారి నుండి ఎల్బీనగర్ గ్రామం వరకు వయా దుంపలగూడెం ద్వారా కోటి 58 లక్షల వ్యయంతో రహదారి మరమ్మత్తుల పనుల శిలాఫలకాన్ని కలెక్టర్ దివాకర్ టిఎస్‌తో కలిసి ఆవిష్కరించారు. మొద్దులగూడెం, కర్లపెల్లి పాపయ్యపల్లి మొద్దుల గడెం రహదారి మరమ్మతుల పనులకు గాను కోటి 28 లక్షల వ్యయం చేయనున్నట్లు శిలాఫల్కం ఆవిష్కరించి మంత్రి సీతక్క మాట్లాడారు. మండలంలో 13 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. తాసిల్దార్ సజన్ కుమార్ ఆధ్వర్యంలో 13,01,506రూపాయల విలువైన చెక్కులను అందజేసి కళ్యాణ లక్ష్మిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
మంగళవారం | అక్టోబర్ 22, 2024 | www.navatelangana.com

కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి టీ.ఉప్పలయ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



అక్టోబర్ 25న మున్సిపల్ కార్మికుల ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి టి.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ చౌరస్తా అమృత జంక్షన్‌లో 9,10 మున్సిపల్ డివిజన్లో కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ మన పక్కనేఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల వేతనాలు రూ.21వేలు అమలు చేయడం జరుగుతుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మున్సిపల్ కార్మికులను అర్ధాకలికి గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం జీతాలు పెంచలేదని, ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేసి ఓడించడం జరిగిందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మున్సిపల్ కార్మికుల వేతనాలు పెరుగుతాయని ఎన్నోఆశలతో ఎదురుచూస్తున్నా ఈ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల గురించి పట్టించుకోవడంలేదని, అందుకోసం కనీస వేతనాల అమలు, పెర్మినెంట్ డిమాండ్ల సాధనకోసం హైదరాబాద్ సీడీఎంఏ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాకి వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు, జవాన్లు వడ్డెమాని శ్రీను, బాబు, రమేష్, శ్రీధర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సుబేదారి



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హనుమకొండ నగరంలో నిర్వహించ బడుతున్న డయాగ్నస్టిక్ సెంటర్ల, యజమాన్యాలు పేషెంట్ల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసుకుంటూ దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్ కు ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. డయాగ్నస్టిక్ సెంటర్లు మెడికల్ కౌన్సిల్ నియమ నిబంధనలు పాటించడం లేదని, ఫీజుల బస్సులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారే ఫీజులు వసూలు చేస్తూ, పేషెంట్లను దోచుకుంటూ, డయాగ్నస్టిక్ సెంటర్లకు పంపే డాక్టర్లకు ఆర్ఎంపి, పిఎంపి లకు కమిషన్లను ఇస్తూ అవినీతిపరులను తయారు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి, పేషెంట్లను దోచుకుంటున్న స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

దళితుల అభివృద్ధికి కృషి చేసేది కాంగ్రెస్సే

నవతెలంగాణ-పరకాల

దళితుల అభివృద్ధికి కృషి చేసేది ఏకైక పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వమని ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్రపటాలకు చంద్రమౌళి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా దళితులకు పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధి ఆకాంక్ష నెరవేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకుర్తి శ్రీనివాస్, సురేష్, సూర్యం, వరుణ్ సుధాకర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఉరేసుకొని బైక్ మెకానిక్ మృతి

నవతెలంగాణ-పరకాల



పరకాల పట్టణానికి చెందిన బైక్ మెకానిక్ మెరుగు మధుసూదన్ (45) మనస్థాపంతో ఆదివారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందినట్లు సీఐ వీ.క్రాంతి సోమవారం తెలిపారు. సీఐ కథనం ప్రకారం వివరాలు ఇలాఉన్నాయి. పట్టణంలోని మమతనగర్ కాలనీలో బైక్ మెకానిక్ చేస్తున్న మెరుగు మధుసూదన్ ఇటీవల కాలంలో రోజు మద్యం తాగి ఇంటికి వస్తున్నాడని భార్య మనిషా మందలించడంతో మనస్థాపానికి గురై ఆదివారం సాయంత్రం బాగా మద్యం తాగి వచ్చి బెడ్‌రూమ్‌కు వెళ్లి తలుపులు వేసుకుని ఎంతకితలుపులు తెరవకపోవడంతో పక్కవారికి సమాచారం ఇవ్వడంగా వారు వచ్చి తలుపులు తెరిచేసరికి చున్నీతో ఫ్యానుకు ఉరేసుకొని మృతి చెంది ఉన్నాడు.

మృతుడి భార్య మనిషా ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని సీఐ తెలిపారు.

విశ్వనాథ కాలనీలో వైద్య శిబిరం

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని విశ్వనాథ కాలనీ గ్రామంలో వంగర పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు సోమవారం నిర్వహించారు. బీపీ, షుగర్ దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి మందులు పంపిణీ చేశారు. పొగాకు ఉత్పత్తులను వాడవద్దని వివరించారు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ముతార్ రెహమాన్ డాక్టర్ రుబీనా ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ఆదర్శంగా నిలవాలి

టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జిల్లాలోనే వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఆదర్శంగా నిలవాలని టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు అన్నారు. సోమవారం హన్మకొండలోని శేఖర్‌రావు నివాసంలో ఆయనను ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శేఖర్ రావు మిఠాయిలు తినిపించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వర్కింగ్ జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ వత్తి పట్ల నిబద్ధత చాటుకున్నారని,జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే నాగరాజు దష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐత ప్రవీణ్‌కుమార్, మల్లెపాక కుమార్, నాంపల్లి మల్లేశం, బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్, బండారి విక్రమ్, పిట్టల భాస్కర్, పసునూరి మురళి, బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు,కత్తి వేణు కుమార్, రాజు,సట్ల అనిల్, రాజ కొమురయ్య, హరీష్ పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-వేలేరు



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సోమవారం బాధితునికి అందజేసినట్లు ఎస్ఐ ఏ.సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వివరాలు తెలుపుతూ వేలేరు మండలం కమ్మరిపేటకు చెందిన భూక్యా తిరుపతి తన మొబైల్ ఫోన్‌పోయిందని సీఈఐఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోగా ఫోన్ ఆచూకీ కనిపెట్టి సోమవారం రోజు తిరుపతికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఫోన్ పోగొట్టుకున్న వారు సిఇఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ చేసుకుంటే మీ ఫోన్ దొరకబట్టి ఇప్పించడం జరుగుతుందని భరోసా కల్పించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిధిలోని గ్రామాల్లో ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు ఆదివారం రాత్రి హనుమకొండ పట్టణంలో ట్రస్మా వడుప్సా ఆధ్వర్యంలో ప్రొఫెసర్ డాక్టర్ ఏ.అమృతరావు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని కాట్రపల్లి సిఎస్ఐ పాఠశాల నుంచి ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, రాజన్న, వివేకానంద పాఠశాల నుండి కుమార్, వేద పాఠశాల నుండి విజయ్, వేదలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంసా పత్రం, మెమొంటోతో సత్కారం అందుకున్నారు. వీరిని తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వరంగల్ సీపీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో భీమారంలోని శుభం కళ్యాణవేదికలో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ప్రారంభించారు. హనుమకొండ, కాజీపేట, కేయూసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహం ఈ రక్తదాన పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పోలీస్‌కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్త్‌డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, సత్యనారాయణ రెడ్డి, సతీష్, యం. జి. యం రక్తనిది ఇంచార్జ్ ఆశతో పాటు ఎస్.ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-సుబేదారి



జ్యోతిబసు, భగత్‌సింగ్‌నగర్ వాసులకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని హనుమకొండజిల్లా సీపీఐ(ఎం)కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. హనుమకొండ మండలం 4వ డివిజన్ పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని జ్యోతిబసు నగర్ ఫేస్-1, ఫేస్-2, 2వ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలలో నివసిస్తున్న పేదలకు ఇంటిస్థలాలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు చేసి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం)నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సుమారు వంద మందితో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిబసునగర్ ఫేస్-1, ఫేస్-2లో ఎస్సారెస్పీ కాలువ కోసం ప్రభుత్వం భూమిని సేకరించింది కాల్వకుపోగా మిగిలిన భూమిలో భగత్‌సింగ్‌నగర్‌లో కోమలకుంట చెరువు ఎస్సారెస్పీ కాలువ రావడంతో ప్రభుత్వమే తొలగించిందని దాని కింద పారకం కూడా లేదు. దీంతో గత 18ఏళ్ల క్రితం ఇల్లు లేని నిరుపేదలు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. వీరికి ప్రభుత్వం నుండి ఆధార్ కార్డు, రేషన్ కార్డు,కరెంటు మీటర్లు, హౌస్ హోల్డర్ పేరుతో ఇంటి నంబర్లు, నీటిపన్ను మున్సిపాలిటీకి చెల్లిస్తున్నారన్నారు. ఈ కాలనీల్లో నివసించే పేదలు అన్ని రకాలుగా పట్టాలు ఇవ్వడానికి అర్హులు గత ప్రభుత్వంలో 58 జీవో ప్రకారంగా ఇంటిపట్టా కోసం దరఖాస్తులుచేసుకోగా సర్వే పూర్తయిందన్నారు. అయినా పట్టాలు గత ప్రభుత్వం ఇవ్వకుండా వీరిని విస్మరించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పథకం ప్రవేశపెట్టిందని అన్నారు.

సొంత స్థలం ఉంటేనే ఈ పథకం వర్తిస్తుందని గైడ్లైన్స్ ఇచ్చింది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలో చేసినటువంటి సర్వేలను పరిశీలించి పేదలందరికీ పట్టాలిచ్చి ఇందిరమ్మ పథకం కింద 7లక్షలతో ఇండ్లను మంజూరు చేయాలని వారి డిమాండ్ చేశారు. లేనియెడల అర్హులైన వారిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాట నిర్వహిస్తామని, గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని వారు హెచ్చరించారు.

ఇందిరమ్మ కమిటీలు కాదు అవి కాంగ్రెస్ కమిటీలు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇస్తామని దానికోసం గైడ్లైన్స్ జీవో నెంబర్ 7ను ప్రకటించింది. దీని ప్రకారం చైర్మన్‌గా కార్పొరేటర్ సభ్యులుగా ఒకరు బీసీ, ఒకరు ఎస్సీలేదాఎస్టీ,మహిళా ఎస్ హెచ్ జి సభ్యులు ఒకరు , కన్వీనర్‌గా వార్డు అధికారిని పెట్టాలని నిబంధన ఉన్నా కాంగ్రెస్ పార్టీ చెందిన కార్యకర్తలనే ఇందిరమ్మ కమిటీలు పేరుతో వేస్తున్నారని అన్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండదనేది అర్థమవుతుందని, కాబట్టి కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలతో కాకుండా అందరితో కలిపి కమిటీ వేయాలని బొట్ల చక్రపాణి, వాసుదేవ రెడ్డి లు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్, నాయకులు మంద మల్లేశం, ఇంజపెల్లి రాజు, బొట్ల కుమారస్వామి ,భాస్కర్, ఒంటెల పాపయ్య ,మద్దెల సురేందర్, అభిరామ్ రాజ్, రవి, నవీన్ ,స్వప్న ,రజిత, విజయ ,యమునా ,అనిత, అమత ,సదానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ, స్వీప్ కార్యక్రమాలు

నవతెలంగాణ-సుబేదారి



ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ స్వీప్ కార్యక్రమాల నిర్వహణ చేపట్టాలని, యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని రాష్ట్రముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ స్థానాల ఓటరు విచారణ , ఓటర్ జాబితా రూపకల్పన పై సీఈఓ జిల్లా కలెక్టర్‌కు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. జిల్లాలో ఓటర్‌జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని ఈసీఈ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలో గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాకలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దెభవనాల్లో ఉంటూ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనేక మార్లు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వంపై అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ సరైన మౌలిక సదుపాయాలు లేక సతమతమవుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి గురుకులాలకు సొంతభవనాలు నిర్మించాలన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్యార్థులు మూడేళ్ళుగా బకాయిలు విడుదల కాకపోవడంతో సర్టిఫికెట్లు తీసుకునే దగ్గర సొంతడబ్బులు కట్టి తీసుకుంటున్నారన్నారు.

డబ్బులు కట్టని ఎడల యజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లా కేంద్రంలో రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. లేదంటే హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాన్ని కలిగి ఉండాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



విద్యార్థులు ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాన్ని కల్గి ఉండాలని వరంగల్ కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి అన్నారు.వరంగల్ కిట్స్ లోని డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్- యంబిఎ విభాగములో ఐదుగురు ఎంబీఏ చివరి సంవత్సరం విద్యార్థులు హైదరాబాద్‌లోని "మైండ్‌ట్రీ" ఎంఎన్‌సి కంపెనీలో ఇంటర్న్‌షిప్‌లను సాధించారని ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ ఎంఎన్‌సి మైండ్‌ట్రీలో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కోరడం సంస్థతో పాటు ఎంబిఎ విభాగానికి ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు వినయ్, హరిప్రియ, వాగ్దేవి, మేఘన, హేమ అనే విద్యార్థులను ఆయన అభినందించారు."విద్యార్థుల, అధ్యాపకుల సాంకేతిక మేనేజ్మెంట్ నైపుణ్యాభివద్ధి సామర్థ్య ల కోసం పలు అంశాలపై అవగాహన సదస్సులు కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని నిర్వహించడం వలన ఈ విజయం సాధించింది ఆధునిక సాంకేతిక రంగాలపై విజ్ఞానం మరియు నైపుణ్యాలు పరిశ్రమల లో పెంపొందించుకోవడానికి ఇది ఒక అద్భుతమైన యాజమాన్య సాంకేతిక విజయంగా నిలచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్. పి. సురేందర్, శిక్షణ, ప్లేస్‌మెంట్ అధికారి, డాక్టర్ టి.చంద్రబాయి, బృందం, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, వివిధ విభాగాల విభాగాధిపతులు, డీన్‌లు, కిట్స్ వరంగల్ 60మంది ఎంబిఎ విద్యార్థులు, అధ్యాపకులు, డాక్టర్ జి.రత్నాకర్, డాక్టర్ సునీత చక్రవర్తి, డాక్టర్ ఎస్.సారిక, కె.శశాంక్, డాక్టర్ కె.జైపాల్, శ్రీమతి. టి. త్రివేణి, సిబ్బంది ఐదుగురు ఎంబీఏ విద్యార్థులకు అభినందించారు.

ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం

నవతెలంగాణ-హసన్‌పర్తి





హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శాంతరాం కర్ణ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లడ్డాక్ లోని సిఆర్పిఎఫ్ జవాన్లపై చైనా ఆర్మీ జరిపిన దాడిలో 17మంది జవాన్లు వీర మరణం పొందారని అప్పటినుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న వారి స్మృతికి నివాళులర్పిస్తూ జాతీయ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు నాగరాజు, వెంకట్, అరుణ, పి.సంధ్య, సంధ్య, సుచిత్ర, ప్రవళిక,సబిహా, సుధారాణి, భవాని పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేర్ లోని పలు కూడళ్లలో వేలేరు ఎస్సై ఏ సురేష్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరుంచుకొని ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి అమరులైన పోలీసుల సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. ఉద్యోగ ధర్మాన్ని పటిష్టంగా నిర్వహించిన పోలీసుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేలేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-హసన్‌పర్తి



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఎంశ్రీ బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో తన సొంతనిధులతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విద్యార్థి విద్యార్థినీలకు పాఠశాల డైరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థి విద్యార్థినిలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్నిరాసి పెట్టుకుని, ఇంటికి వెళ్ళాక తమ తల్లిదండ్రులకు తెలియపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రజిత, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్,కాంగ్రెస్ నాయకులు వింజమూరి వెంకన్న, వీసం సురేందర్ రెడ్డి, మేకల ఆనంద్,ఎర్ర ప్రకాష్, రామంచ ఐలయ్య, పెద్దమ్మ నర్సింహారాములు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను పరిశీలించిన కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పి. ప్రావీణ్య వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు అందించిన వినతులను స్వీకరించారు. ప్రజావాణిలో వివిధ సమస్యలపై నుండి 106 వినతులు అందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవీ.గణేష్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-పరకాల



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు బొచ్చుకళ్యాణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బస్టాండ్ కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ,స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్న రూ.8 వేల కోట్లు విడుదల చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే రాబోయేరోజుల్లో ధర్నా రాస్తారోకో కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మడికొండ ప్రశాంత్, సాయి తేజ, వరుణ్, ఈశ్వర్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కన్నారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లువితరణ

నవతెలంగాణ-వేలేరు



వేలేరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ కన్నారం పాఠశాల విద్యార్థులు 100 మందికి మధురమ మెమోరియల్ ట్రస్ట్ హుజురాబాద్ చైర్మన్ రిటైర్డ్ ఉపాధ్యాయులు గంగిశెట్టి జగదీశ్వర్‌రెడ్డి 100 పరీక్షప్యాడ్లు, 200 పెన్నులను సోమవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్‌ఎం విజయ మోహన్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టడీ సర్కిల్ ఏర్పాటు ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-సుబేదారి



బాలసముద్రం ఎస్సీ సంక్షేమ బాలికల కాలేజీ హాస్టల్ ఎదురుగా గిరిజన బాలుర స్టడీ సర్కిల్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాలేజీ విద్యార్థుల హాస్టల్ ఎదురుగా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం వల్ల మానసికమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, అమ్మాయిల హాస్టల్ ఎదురుగా కనీసం 20మీటర్ల దూరం కూడాఉండదని, ప్రహరీ గోడ తప్ప ఇతర సెక్యూరిటీ ఏమీలేదని, దీంతో ఈ బాలికలకు బాలుర తో అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని,ఇప్పటికే విద్యార్థినీలు, యువతులపై ప్రేమ పేరుతో జరుగుతున్న అఘాయిత్యాల వల్ల రాష్ట్రంలో అనేక చోట్ల విద్యార్థినిలకు రక్షణా లేకుండా పోయిందన్నారు. అమ్మాయిల హాస్టల్ ఎదురుగా అబ్బాయిల హాస్టల్ పెట్టడం వల్ల, అనేక ఇబ్బందులకు అవకాశం ఉంటుందని, స్టడీ సర్కిల్ ను ఇక్కడ కాకుండా ఇతర చోట ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కళాకారుల సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

వరంగల్‌లో ఈనెల 28న జరిగే ఉద్యమకళాకారుల సదస్సులో కళాకారులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ వైద్యుల రజిత సోమ వారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం కన్వీనర్ ఎల్లాపోశెట్టి, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆమె తెలిపారు.

పింగిళి కళాశాలలో జాతీయ సదస్సు

నవతెలంగాణ-నయీంనగర్

"ఎ స్టడీ ఆఫ్ ఉమెన్ క్యారెక్టర్స్ ఇన్ రామాయణ అండ్ ఇట్స్ రిలవెన్స్ ఇన్ మోడ్రన్ ఎరా' అనే అంశంపై హిందీ, సంస్కృతం విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండురోజుల జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డాక్టర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ అడిషనల్ డిసిపి పి.సంజీవ్ పాల్గొన్నారు. సదస్సులో డిసిపి ప్రసంగిస్తూ చిన్నతనంలో తన మాతృమూర్తి పడిన కష్టాలను త్యాగాలను రామాయణంలో సీతాదేవి పడిన కష్టాలవంటివని,అమ్మకు జీవితాంతం ఋణపడి ఉంటానని అన్నారు. రామాయణంలోని సీత, ఊర్మిళ మొదలైన పాత్రలు ధైర్యం, త్యాగానికి ప్రతీకలుగా ఉంటాయన్నారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ మమత జాతీయ సదస్సు ప్రాధాన్యతను తెలియ జేసి సదస్సు రిపోర్ట్ అందించారు.సదస్సు ప్రాధాన్యతను సంస్కృత విభాగాధిపతి శ్రీమతి కె.రాజేశ్వరి వివరించారు.కార్యక్రమంలో కెయు విశ్రాంత ప్రొఫెసర్ సంజీవ రామాయణ ఔన్నత్యాన్ని వివరిస్తూ కీలకోపన్యాసం చేసారు. ఓయు సంస్కృతం ప్రొఫెసర్ విద్యానంద్ ఆర్య,వరంగల్ ఎన్ ఐ టి ప్రొఫెసర్ కె.ఆనంద్ కిషోర్, కెడిసి సంస్కృతం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ.కష్ణయ్య, విశ్రాంత రీడర్ డాక్టర్ సిహెచ్.రోహిణి రామాయణ స్త్రీ పాత్రల ప్రాధాన్యతను వివరిస్తూ సభలో ఉపన్యసించగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం అక్టోబర్ 22, 2024

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకుని జిల్లాలోని అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద, స్మృతి పరేడ్‌లో భాగంగా కలెక్టర్, ఎస్పీ, ఓఎస్‌డి బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్‌కలిసి పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భంలో పోలీసు వ్యవస్థ కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరపున ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. అక్టోబర్ 21 1959లో లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద మన పోలీసులు విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ అక్రమంగా దాడి చేసి 10మంది పోలీసులను హతమార్చిందన్నారు. నీటి నుంచి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్‌డే నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జయశంకర్ భూపాలపల్లిలో దశాబ్దాల క్రితం మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండేదని, జిల్లా పరిధిలో 18మంది పోలీసులు సంఘవిద్రోహశక్తులతో పోరాడి చిరస్మరణీయులైన విషయం గుర్తు చేశారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో ఎస్పీ సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి అవసరాలైన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు.



'రక్తదాతలు ప్రాణదాతలతో సమానం'

రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (పోలీసు ఫ్లాగ్ డే) పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సహకారంతో జిల్లా పోలిస్‌శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశా రు. ఎస్పి కిరణ్ ఖరే రక్తదానం చేశారు. అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవ డంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ ప్రతి వ్యక్తి రక్తదానం చేసే గుణాన్ని ఏర్పరచుకోవాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు ఎస్పీ బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, డిఎ స్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

పరిమితికి మించి ఇసుక రవాణా చేసే వాహనాలు నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టీజీఎండిసి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశపు హాలులో రెవెన్యూ, పోలీస్, టిజి ఎండిసి, మైనింగ్, రవాణా, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, భూ గర్భజలాలు తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. పరిమితికి మించి ఇసుక రవాణా చేయడం వల్ల రహదారులు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదాల నియంత్రణకు నిరంతర పర్యవేక్షణ చేయాలని, అలాంటి వాహనాలకు జరిమానా విధించాలని ఆదేశించారు. గతంలో ఇసుక తీయడానికి అనుమతి ఇచ్చిన అన్నారం, చిన కాళేశ్వరం ప్రాజెక్టుల్లో వర్షాలు, వరదలు వల్ల అనుమతి ఇచ్చిన మేరకు ఇసుక తీయలేకపోయారని అన్నారు. తిరిగి అనుమతి ఇచ్చేందుకు టిజి ఎంఐడిసి ఎండికి సిఫారసు చేయాలని సూచించారు. అధిక ఇసుకలోడుతో వెళ్తున్న వాహనాల నుండి ఇసుకను సంబంధిత మండల తహసీల్దార్ పర్యవేక్షణలో దిగుమతి చేసి అట్టి ఇసుకను ప్రభుత్వ కార్యక్రమాల కు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మైనింగ్ ఏడి జయ రాజ్, టిజిఎండిసి పిఓ శ్రీరాములు, డిపిఓ నారాయణరావు, రవాణా శాఖ అధికారి సంధాని, కాటారం డిఎస్పి రామ్మోహన్ రావు, ఇరిగేషన్ డిఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచారం నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్

నవతలంగాణ-భూపాలపల్లి

పొరపాట్లకు తావులేకుండా ప్రజల సమగ్ర సమాచారం నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆశా కార్యకర్తలను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో కుటుంబ సంక్షేమ శాఖ రూపొందించిన ఆశా కార్యకర్తల దిన చర్యల రికార్డు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్తకు ఈ రికార్డ్ అందిస్తామని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, వివరాల నమోదుకు దోహదపడతాయని అన్నారు. తద్వారా నాణ్యమైన సేవలందించడానికి రికార్డు ఉపయోగపడుతుందని తెలిపారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆర్డీఓ మంగిలాల్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అడ్వాన్స్ ట్రెనింగ్ కేంద్రాలు ద్వారా శిక్షణా కేంద్రాల్లో సీట్లు భర్తీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో సీట్లు భర్తీపై సమీక్షా సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. అడ్వాన్స్‌డ్ శిక్షణా కేంద్రంలో 6 కోర్సుల్లో అడ్మి షన్లు జరుగుతున్నాయని, 172 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు 43 మంది దరఖాస్తులు చేసారని ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసేం దుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ కోర్సులు పూర్తి చేయడం వల్ల యువతకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ నెల 24వ తేదీన ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో 10వ తరగతి ఆపై విద్యార్హతలున్న విద్యార్థులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీ ఈ నెల 30 వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. https:/iti.telangana.gov.in ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు. వివరాలకు 89851 00563 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. డీఈఓ, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, ఉపాధి కల్పన అధికారి, డీఆర్డీఓ, డీపీఓ, పరిశ్రమల శాఖ జీఎం, వ్యవసాయ అధికారి అవగాహన సదస్సు కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అడ్వాన్స్ ట్రెనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జాంలా నాయక్, డీపీఓ నారాయణరావు, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ, విద్యాశాఖ అధికారి రాజేందర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటయ్య, ఉపాధి కల్పనాధికారి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

మిరప పంటను వ్యవసాయ అధికారుల సందర్శన

నవతెలంగాణ-రేగొండ



కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో సోమవారం చిరిపోతుల సాంబయ్య మిరప క్షేత్రాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారులు వాసుదేవ రెడ్డి, సారయ్య, ఉద్యానశాఖ అధికారి సునీల్‌కుమార్ సందర్శించారు. పంటలో నులిపురుగుల బెడద తెగులు సమస్యలను గుర్తించామని, దీని నివారణకు 5కిలోల ఫ్యూరడాన్ 3జి గుళికలను, 10 కిలోల సన్నటి ఇసుకలో కలిపి మొక్క మొదలల్లో చల్లడంతో పాటు, 3కిలోల ట్రైసిలోమైసిస్ బయో ఏజెంట్ ని, 100 కిలోల వేప పిండిలో గానీ, పశువుల ఎరువులో గాని కలిపి మొక్క మొదల్లో చల్లాలని సూచించారు. లేదంటే సుడోమోనాస్ జీవ శిలీంద్రాన్ని 100 కిలోల పశువుల ఎరువులు కలిపి తోటలో చల్లుకోవాలని తెలిపారు. తద్వారా తెగుల్ల బెడదను కొంతవరకు నివారించవచ్చని అన్నారు. సమస్యను గుర్తించిన వెంటనే నీటి తడులను ఆపాలని, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

3వారాలు...115 దరఖాస్తులు

'ప్రజావాణి'కి వినతుల వెల్లువ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తులు చేసుకుంటున్నారు. ప్రతీ వారం వినతులు అధికంగా వస్తున్నాయి. ఈ నెల అక్టోబర్‌లో 7న 36 దరఖాస్తులు, 14న 44 దరఖాస్తులు వచ్చాయి. సోమవారం(21)న నిర్వహించిన ప్రజావాణిలో 35 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా ఈ మూడు వారాల్లో ఇప్పటి వరకు 115 దరఖాస్తులు రావడం గమనార్హం.

'తన తండ్రి మారేపల్లి రాజయ్య భూపాలపల్లి మండలం జంగేడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్‌ఏ పీడీగా విధులు నిర్వహిస్తూ 2.12.2022న మరణించాడు. ముగ్గురు కుమారులలో నేను పెద్దవాడిని. నాకు కారుణ్య ని యామకం కింద ఉద్యోగ అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశాను. కానీ, నాకు పక్షవాతం రావడం, ఆరోగ్యం సహ కరించక ఉద్యోగం చేయలేని పరిస్థితిలో ఉన్నాను. కారుణ్య నియామకం కింద రణధీర్ కుమార్‌కు ఉద్యోగ అవకాశం కల్పించాలి.' అని పరకాల మండలం పరకాల గ్రామానికి చెందిన మారేపల్లి సందీప్‌కుమార్ దరఖాస్తు చేశాడు.'నా భర్త 2-11-1997న నక్సలైట్లు పేల్చిన బాంబు దాడిలో అక్కడికక్కడే మరణించాడు. అప్పటి ప్రభుత్వం వితంతు పెన్షన్ మంజూరు చేసింది. తన కొడుకుకు 1999లో కార్యాలయ సబార్డినేట్ ఉద్యోగం ఇచ్చారు. తదుపరి 1998 నుంచి 2022 వరకు ఇచ్చిన పెన్షన్ నిలుపుదల చేశారు. తిరిగి పెన్షన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలి.' అని చిన్నకోడేపాక గ్రామం, కొత్తపల్లి ఘోరీ మండలానికి చెందిన సాధు భాగ్య దరఖాస్తు చేశారు. 'భూపాలపల్లి జిల్లా జయశంకర్ కాలనీ వాసులు భూపాలపల్లి జయశంకర్ కాలనీ సమీపంలో ఉన్న పేరడైజ్ బార్ అండ్ రెస్టారెంట్ వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నాం. అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యంబాబులు మద్యం సేవించి వాహనాల శబ్దాలతో పాటు మూత్ర విసర్జన చేయడం, వ్యర్థాలు రోడ్డుపై వేయటం, మద్యం సీసాలు పగలగొడుతూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు. బారు పక్కన ఉన్న రోడ్డు నుండి కాలనీ లోపలికి వెళ్లే క్రమంలో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేరడైజ్ బార్ అండ్ రెస్టారెంట్‌ను జయశంకర్ కాలనీ మెయిన్ రోడ్డు నుంచి తొలగించి వేరే ప్రాంతానికి తరలించాలి.' అని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు.

ఇసుక లారీలను దారి మళ్ళించాలి

మహదేవపూర్ : మహాదేవపూర్ మండలంలోని అంబటిపెల్లి గ్రామంలోని పంకెన, పెద్దంపేట ఇసుక క్వారీల నుండి వస్తున్న ఇసుక లారీలను దారి మళ్ళించాలని అంబటిపల్లి గ్రామస్తులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు, మహదేవపూర్ డిప్యూటీ తహసీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఆయా క్వారీల నుండి ఇసుక లోడుతో వస్తున్న లారీల ద్వారా రోడ్డు ప్రమాదాలతోపాటు, దుమ్ము ధూళితో అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుకలారీల రవాణాతో నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నామని, గ్రామంలో గల ప్రధాన రహదారి గుండా లారీలు వెళ్లకుండా గ్రామస్తులందరూ కలిసి తీర్మానం చేసుకున్నట్లు వివరించారు. గ్రామ ప్రధాన రహదారి నుండి కాకుండా లారీలను గ్రామాలపల్లి నుండి బైపాస్ రోడ్డు పునరుద్ధరించి లారీలను దారి మళ్లించాలని కోరారు. పుట్ట సూర్యనారాయణ, పత్తి మల్లేష్, దామరకుంట శ్రీనాథ్ గుజ్జుల శంకర్, అమృత, సంతోష్, దేవేందర్, వావిలాల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యమివ్వాలి : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి, చట్ట ప్రకారం పరిష్కారానికి చొరవ చూపాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో 15 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని ఎస్పీ స్వీకరించి, వారితో ముఖా ముఖీ మాట్లాడి సమస్యలు తెలసుకున్నారు. పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. సంబంధిత పోలిస్ అధికారులకు ఫోన్ ద్వారా తెలిపి బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. నిర్ణీత సమయంలో జిల్లా పోలిస్ కార్యాలయానికి వివరాలను నివేదిక రూపంలో పంపించాలని ఆదేశించారు.

తక్షణ చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకొచ్చారని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల జిల్లా అధి కారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఐడీఓసీ కా ర్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్య క్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 35 దరఖాస్తులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాల యంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించ డానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించామని, పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడాలి

- డీసీఈబీ సెక్రటరీ ఒంటేరు చంద్రశేఖర్

నవతెలంగాణ-గణపురం



విద్యార్థులు పరీక్షలను బాగా రాయాలి అంటే భయం విడనాడి జ్ఞాపక శక్తి పెంచుకోవాలని ఏకాగ్రతతో చదవాలని జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఒంటేరు చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని ఎస్ఏ-1 పరీక్షల సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయం మోడల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో స్వయం కృషితో ఎదగాలని అన్నారు. పరీక్షలంటే భయం వీడి ఉత్తీర్ణత శాతం పెంచుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. ఎస్ఏ-1 పరీక్షలను జిల్లాలో ప్రధానోపాధ్యాయులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. ఎలాంటి ఆటంకాలు అవకతవకలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. నవంబర్ 2న ప్రశ్న పత్రాలను మూల్యాంకనం, నవంబర్ 5న విద్యార్థుల మార్కులను ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని కోరారు. నవంబర్ 16న తల్లిదండ్రులు,టీచర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉప్పలయ్య, డీసీఈబీ అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్నారం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు, కాళేశ్వరం ఎస్సై సీహెచ్ చక్రపాణి ఆధ్వర్యంలో సోమవారం 12 సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నారం గ్రామ ప్రజలను సిఐ అభినందించి మాట్లాడారు. సీసీ కెమెరాలు నేరాలు నియంత్రించడంలో ఉపయోగపడతాయని అన్నారు. అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెహికల్ నెంబర్ గుర్తించి నేరస్తులను పట్టుకోవడానికి, రాత్రి సమయంలో దొంగతనాలు జరిగినప్పుడు దొంగలను గుర్తించడానికి సీసీ కెమెరాలు దోహదపడతాయని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశమై మాట్లాడుతూ... నూతన చట్టాలు,సైబర్ నేరాలపై, డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలు పెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని అన్నారు. విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, గుట్కాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు వారి పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయొద్దని, విధిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని వివరించారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మావోయిస్టులకు సహకారం అందించొద్దని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జేఎంఈటీలకు ఓవర్మెన్ ప్రమోషన్లు ఇవ్వాలి

- సీఐటీయూ నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణిలో 2016లో అప్పాయింట్ అయి పనిచేస్తున్న జేఎంఈటిలకు వెంటనే ఓవర్మెన్ ప్రమోషన్లు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూని యన్ (ఎస్సీఈయు-సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2016 లో అపాయింట్ అయిన జేఎంఈటీ లకు వారి యొక్క ట్రెనింగ్ పీరియడ్ ముగిసినప్పటికీ ఓవర్మెన్ ప్రమోషన్లు ఇవ్వకపోవడంతో వారు తీవ్ర మనస్థాపానికి గుర వుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థలో ఓవర్‌మెన్ ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని నింపకుండా ఇంకా జెఎంఈటిలు గానే పనిచేస్తున్నట్టు చెప్పారు. దీంతో ఒకరోజు సర్దారు, ఒకరోజు షాట్ ఫైరర్, ఒకరోజు ఓవర్మెన్ గా వెళ్లడం జరుగుతుందని అన్నారు. అదే ప్రమోషన్ ఇస్తే ఓవర్మన్‌గా ఒకే పనికి వెళ్తామని, సంస్థకు సైతం కొత్తవారు వస్తుండడంతో వారికి మార్గదర్శకులుగా కూడా పనిచేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సమయానికి వచ్చే ప్రమోషన్లు ఇవ్వకుండా ఆలస్యం చేయడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం ఇప్పుడు కొత్తగా చేరిన జేఎంఈ టిలకు ట్రెనింగ్ పిరియడ్ ముగియగానే ఓవర్ మెన్ ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఇలాంటి విషయాలపై గెలిచిన సంఘాలు స్ట్రక్చర్ సమావేశాలను ఉపయోగించుకోవాల్సి ఉండగా దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. వెంటనే యాజమాన్యం, గుర్తింపు సంఘం స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి సమస్య లను పరిష్కరించాలని కోరారు.

23న కొమురం భీం వర్ధంతి సభ

- ఐటీడీఏ పిఓ రాక : ఆదివాసీ సంఘాలు



నవతెలంగాణ-మహదేవపూర్

అక్టోబర్ 23వ తేదీన మహనీయులు కొమురం భీం వర్ధంతిని పురస్కరించుకొని మహదేవపూర్ మండల కేంద్రంలో జరిగే వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా రావాలని ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రాని ఏటూరునాగారంలో సోమవారం జయశంకర్ జిల్లా ఆదివాసీ సంఘాల నాయకుల కలిసి ఆహ్వానించారు. గిరిజన పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, ఎస్టీ కమ్యూనిటీ హాల్‌ని మరమ్మత్తులు చేయించాలని కోరారు. గిరిజన సమస్యలని పరిస్కారించాలని అన్నారు. ఇందుకు పీఓ సానుకూలంగా స్పందించి సభకు వస్తానని, త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చినట్టు తెలిపారు. కొమురం బీం వర్ధంతి సభలో ఈ ప్రాంత గిరిజన ప్రజలు అత్యదికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ(జేఏసీ)సంఘాల జయశంకర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు మడె కుమార్,మాజీ ఉపసర్పంచ్‌లు ఎలాది ఇంద్రాసేన, దునే సమ్మయ్య, ఉపాధ్యాయులు కూడిమెత సమ్మయ్య పాల్గొన్నారు.

'ఉపాధి' గ్రామసభలు

- 2025-26 ఆర్థిక సంవత్సరానికి పనుల గుర్తింపు
- ప్రజలు ఆమోదించిన పనులకే తీర్మానాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పనుల వివరాలు

పని దినాల లక్ష్యం	2,19,125
ఇప్పటివరకు పూర్తియినవి	2,01,281
కూలీలకు చెల్లింపులు	రూ.3.91 లక్షలు
100రోజులు పని చేసిన కుటుంబాలు	15
మొత్తం జాబ్ కార్డులు	8,482
కూలీల సంఖ్య	18,870

గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి పేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా ప్రతీ కుటుంబానికి ఏడాదికి వందరోజుల పనిదినాలు కల్పిస్తూ కష్ట కాలంలో వారికి ఆర్థికంగా భరోసా కల్పిస్తోంది. అంతేకాకుండా పథకంలో భాగంగా ఎక్కువగా వ్యవసాయ అనుబంధ పనులైన కుంటల నిర్మాణం, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ పనులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనులు ఖరారు చేసేందుకు ఈజీఎస్ అధి కారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. చేపట్టాల్సిన పనులను క్షేత్రస్థాయిలో గుర్తిస్తున్నారు. అయితే అన్ని పంచాయతీల్లో రెండు దఫాల్లో గ్రామసభలు నిర్వ హిస్తారు. మొదటి గ్రామసభలో ఉపాధిహామీ పథకం కిందకు వచ్చే 266 పను లకు సంబంధించిన వివరాలను ప్రజలకు చదివి వినిపిస్తున్నారు. ఈ క్రమంలో రెండో గ్రామసభ నిర్వహించే లోపు రైతులకు అవసరమయ్యే పనులకు సంబం ధించి దరఖాస్తులు స్వీకరిస్తారు. వాటిపై చర్చించి ప్రజల అభిప్రాయం మేరకు తీర్మానాలు చేస్తారు. ఇందులో భాగంగా ఈనెల 2న మహాత్మాగాంధీ జయంతి రోజు నుంచి ఆయా పంచాయతీల్లో మొదటి గ్రామసభలు, వారం రోజుల తర్వాత రెండో గ్రామసభలు నిర్వహించనున్నట్లుగా అధికారులు చెబుతున్నారు.

నవంబర్ 30 వరకు గ్రామసభలు..

మండలంలోని 15 గ్రామాల పరిధిలో 22 అనుబంధ పల్లెలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో ఉపా ధిహామి పనులను గుర్తించేందుకు మండలంలో నవంబర్ 30 వరకు రెండో విడత గ్రామసభలు నిర్వహించనున్నారు. అనంతరం గ్రామసభల్లో చేసిన తీర్మాణాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తారు. గ్రామస్థాయిలో తీర్మా నించిన పనులను మండల పరిషత్, జిల్లా పరిషతకు పంపించనున్నారు. 2025 మార్చి 31 వరకు ఆమోదించిన పనులను వచ్చే ఆర్థిక సంవత్సరంలో అంటే ఏప్రిల్ 1 నుంచి చేపడుతారు. గ్రామాల్లో ఉపాధి సిబ్బంది, రైతులు, గ్రామస్తులు, పంచాయితి కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నారు.గ్రామాల్లో చేపట్టాల్సిన ఉపాధిహామీ పనుల్లో ప్రజలు, రైతులను భాగస్వాములను చేసి వారు కోరిన పనులు కల్పించేలా ప్రభుత్వం ఏటా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. వీటిని ఎంపీడీఓ, ఏపీఓ, ఈజీఎస్ సిబ్బంది, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నివేదికలు తయారు చేస్తున్నారు.

శాంతియుతంగా షాపుల తొలగింపు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలో టేకుమట్ల నుండి మొగుళ్ళపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో షాపులు క్షవరశాల, కంగన్ హాల్, మొబైల్ ఫోన్ షాప్, కూరగాయల దుకాణం అడ్డుగా ఉన్నాయి. వారం రోజుల కింద రోడ్డు పనులు చేపట్టేటప్పుడు షాపు వారికి నోటీసులు ఇచ్చారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నాయి కాబట్టి రోడ్డుకు అడ్డంగా ఉండడంతో తొలగించక తప్పదని చెప్పి వారికి ఆదేశాలు ఇచ్చారు. అయినా స్పందించకపోవడంతో మళ్ళీ ఆదేశాలు ఇచ్చారు. అయినా వారు షాపు కోల్పోతే మా కుటుంబంతో రోడ్డున పడాల్సివస్తుందని ఖాళీ చేయ లేకపోయారు. టేకుమట్ల మండల పంచాయతీ అధికారులు స్పందించి వారి షాపులు ఉండేందుకు మరోచోట స్థలం కేటాయించారు. స్వచ్ఛందంగా షాపులను తొలగించాలని చెప్పినా వారు ఒప్పుకోలేదు. దీంతో డిపార్ట్మెంట్ సహాయంతో గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో సోమవారం షాపులను ఖాళీ చేయించారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్సై ప్రసాద్ సమక్షంలో జేసీబీలతో షాపులను శాంతియుతంగా తొలగించారు. బాధితులకు వేరొకచోట గ్రామపంచాయతీ స్థలాన్ని కేటాయించి ఇచ్చారు.



ఎర్రబెల్లిని విమర్శిస్తే సహించేది లేదు



నవతెలంగాణ-పాలకుర్తి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును స్థాయి మరిచి విమర్శిస్తే సహించేది లేదని జీసీసీ మాజీ చైర్మన్ ధారావత్ మోహన్ గాంధీనాయక్ స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ జరుపుల బాలు నాయక్, ఓయూ జేఏసీ నాయకులు గుగులోతు రాజేష్‌నాయక్‌లతో కలిసి గాంధీ నాయక్ మాట్లాడుతూ లాకావత్ శ్రీను ఆత్మహత్య చేసుకోవడంతో శ్రీను కుటుంబానికి న్యాయం జరిపి, ఎస్సై, సీఐ లపై చర్యలు తీసుకుని బాధ్యులను శిక్షించాలని గిరిజన సంఘాలు ఆందోళనలు చేసి డిమాండ్ చేస్తే జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకర్ రావును విమర్శిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, నాయకులు యాకూబ్ నాయక్, మహేందర్ నాయక్, వెంకట్ నాయక్, నాగరాజు నాయక్, దొంతమల గణేష్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరిగేంతవరకు ఉద్యమిస్తాం



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి ఎస్ఐ, సిఐల నిర్లక్ష్యంతో పోలీస్ స్టేషన్లోనే ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన లాకావత్ శ్రీను కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు గిరిజన సంఘాలు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర నాయక్ రాథోడ్ స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని కొండాపురం శివారు మేకల తండాలో లాకావత్తు శ్రీను కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లాకావత్ సురేష్ నాయక్, లకావత్ కాలురామ్‌నాయక్‌తో పాటు గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఏడీఈగా బాధ్యతలు చేపట్టిన రణధీర్ రెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సబ్ డివిజన్ కార్యాలయంలో సోమవారం టిజిఎన్‌పీడీసీఎల్ ఆపరేషన్ నూతన ఏడీఈగాపి. రణధీర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఏడీఈ మాట్లాడుతూ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఘనపూర్ సబ్‌డివిజన్, అర్బన్ ఏరియా మాదిరి ముందంజలో ఉంచడానికి, విద్యుత్ సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. విధి నిర్వహణకు పూర్తి సహ కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు శంకర్, శివ కుమార్, విశ్వ సాహితీ, మహేందర్‌రెడ్డి, సబ్ ఇంజనీర్ హరిత, ఉద్యోగులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా మాచర్ల సారయ్య





నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండల కేంద్రంలోని ఐలమ్మ స్మారక భవనంలో సీపీఐ(ఎం) 7వ మండల మహాసభలు ఆదివారం జరిగాయి. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్ పాల్గొన్నారు. మహాసభలో నూతన మండల కమిటి 9 మందితో ఏర్పడింది. మండల కార్యదర్శిగా మాచర్ల సారయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో పార్టీ విస్తరింప చేస్తామని తెలిపారు. మండలంలోని ప్రజలు కార్మికులు, రైతుల సమస్యలపై పోరాడుటకు ముందంజలో ఉంటామని తెలిపారు.మండలంలోని పెండింగ్‌లో ఉన్న చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి చేపట్టాలి అని, మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల, వంద పడకల ఆసుపత్రి , మండల కేంద్రంలోని బస్టాండ్ పునరుద్ధరణ, ఐలమ్మపేరుతో స్మృతివనం ఏర్పాటు చేయాలని మండల మహాసభలో చర్చించామని పైసమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు

నూతన మండల కమిటీ

మాచర్ల సారయ్య, చిట్యాల సోమన్న, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ముసుకు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, ఎదునూరి మదార్, బి.వెంకన్నకో ఆప్షన్ మహిళ తదితరులు ఎన్నికయ్యారు.

ఉరి వేసుకుని గుర్తు తెలియని వృద్ధుడి ఆత్మహత్య



నవతెలంగాణ-పాలకుర్తి

ఉరి వేసుకుని గుర్తు తెలియని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం రాత్రి మండలంలోని మైలారం గ్రామ శివారులో చోటుచేసుకుంది. సోమవారం పాలకుర్తి ఎస్సై లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మైలారం గ్రామ శివారులో గల మామిడి తోటలో గల కొట్టంలో ఉరి వేసుకుని మతి చెందాడని తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకోగా కుట్టంలో ఉరివేసుకుని వేలాడుచున్నాడని తెలిపారు. మతుడికి మెరూన్ కలర్ షర్టు, నల్ల పాయింటు తోపాటు తెల్ల గడ్డం ఉందని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, శవ పంచనామా అనంతరం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్సై లింగారెడ్డి తెలిపారు. వివరాల కోసంపోలీసులను సంప్రదించాలని అన్నారు.

ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొని యువకుడి మృతి



నవతెలంగాణ-పాలకుర్తి

ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి మండలంలోని నారబోయిన గూడెం శివారులో చోటుచేసుకుంది. ఎస్సై ఎం లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం నందా నాయక్ తండాకు చెందిన భూక్య రాజు 20, అదే మండలానికి చెందిన బాధావతు సతీష్ లు తొర్రూరు నుండి పాలకుర్తికి ద్విచక్ర వాహనంపై ఆదివారం రాత్రి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న భూక్య రాజు కు బలమైన గాయాలయ్యాయని తెలిపారు. మతుడు రాజు, సతీష్ లు బావ బామ్మర్దులని, వీరిద్దరూ కలిసి పాలకుర్తిలో పూల దుకాణం నిర్వహిస్తున్నారని తెలిపారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న బాదావత్ సతీష్ కు స్వల్ప గాయాలయ్యాయని అన్నారు. బలమైన గాయాలైన రాజును మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మతి చెందాడని తెలిపారు. రాజు తండ్రి వీరన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అయోడిన్ ఆహార పదార్థాలతో ఆరోగ్యం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అయోడిన్ తగు మోతాదులో ఉన్న ఆహార పదార్థాలను వాడాలని, అయోడిన్ లోపం వలన జాగ్రత్తలు వహించాలని వైద్య, ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ రవీందర్ అన్నారు. సోమవారం ప్రపంచ అయోడిన్ లోపనివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ సుధీర్ కుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ సంధ్యారాణి, సంధ్య, మురహరి, ప్రదీప్, సుమన్, రవికుమార్, సీహెచ్ఓ చింతల వెంకటస్వామి, ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్, అజయ్ కుమార్, ఎల్.టీ సజన, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల కమిటీల్లో అవకాశం కల్పించాలి



నవతెలంగాణ-బచ్చన్నపేట

గ్రామ కమిటీల్లో అన్ని పార్టీలకు అవకాశం కల్పించాలని సీపీఐ(ఎం) లింగంపల్లి కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడెంరాములు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల్లో అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించకుండా సొంత పార్టీ వారే వేసుకోవడంతో నిరుపేదలకు అర్హులకు అవకాశం లేకుండా పోతుందని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీగానే మిగిలిపోతుందని . అన్ని రాజకీయ పార్టీలకు సముచిత స్థానం కల్పించి పేదలకు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామసభల ద్వారానే కమిటీలను ఎంపిక చేయాలని పార్టీలను గ్రామైక్య సంఘాలను ప్రజా సంఘాలను కలుపుకొని కమిటీలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తాడూరి వెంకటమ్మ శాఖా కార్యదర్శి బడంగలబలరాములు పుట్టసిద్దయ్య జంగపోచయ్య తాడూరు నరసింహులు అమరాజు లక్ష్మి పాల్గొన్నారు.

శీను కుటుంబానికి న్యాయం చేయిస్తా

- శ్రీను చావుకు బాధ్యులైన వారిని శిక్షిస్తాం
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్



నవతెలంగాణ-పాలకుర్తి

ఇటీవలే పోలీస్‌స్టేషన్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న శ్రీను కుటుంబానికి న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కొండాపురం గ్రామశివారు మేకల తండాను సందర్శించిన హుస్సేన్ నాయక్ మృతుడు శ్రీను కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీను చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ఎస్సై, సీఐల నిర్లక్ష్యం కారణంగానే శ్రీను మృతి చెందాడని తెలిపారు. ఎస్సై, సీఐ లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తప్పు చేసిన పోలీసులు శిక్ష అనుభవించక తప్పదని స్పష్టంచేశారు. శ్రీను చావుకు బాధ్యులైన వారిని శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని సిపిని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు పోలీస్‌స్టేషన్ వద్దరక్షణ లేకపోవడం బాధాకరమన్నారు. మృతుడి కుటుంబాన్ని ఎస్టీకమిషన్ అండగా ఉంటుందని, మతుడి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరంగల్ సిపితో మాట్లాడి మతుడి కుటుంబానికి న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. శ్రీను మతికి కారణమైన వ్యక్తులను ప్రోత్సహించిన వ్యక్తులను గుర్తించి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని పోలీసులను ఆదేశించారు. పోలీసులు ప్రైవేటు వ్యక్తులకు పని మనుషుల్లా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

అధికారం ఉన్న వారికే సహకరించడం సహజమేనని, మరి పూర్తిస్థాయిలో పనిచేయడం సబబు కాదని సూచించారు. శ్రీను ఆత్మహత్య ప్రభుత్వ ఆత్మహత్యగా భావిస్తున్నానని తెలిపారు. పోలీసుల నిర్లక్ష్యంతోనే శ్రీనుపెట్రోలు పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని, పూర్తిస్థాయి విచారణ అనంతరం చర్యలు చేపట్టి శిక్షించాలని పోలీసులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీఎంపీ సీతారాంనాయక్, జరుపుల బాలు నాయక్, బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి, నాయకులు రామ్మోహన్ రెడ్డి, దొంగరి మహేందర్,లావుడియా దేవేందర్, నాగరాజు, వెంకట్, ప్రవీణ్ నాయక్, హుస్సేన్ నాయక్, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, దుంపల సంపత్, కాలు రామ్‌నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ అన్నారు. ప్రాణాలను సహితం లెక్కచేయకుండా ప్రాణాలు అర్పించి సమాజానికి అందించిన పోలీసు అమరవీరుల సేవలు వెలకట్టలేనివన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలోని అమరవీరుల స్థూపానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్, పోలీసు అధికారులతో కలిసి అమరవీరులకు నివాళులర్పించారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల రక్షణ, భద్రత చర్యల్లో మరింత ముందుకు సాగాలని సూచించారు. అమరులత్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉన్నదని గుర్తుచేశారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ దేశ సరిహద్దులోని అక్సాయ్‌చిన్ ప్రాంతంలో పహరా కాస్తున్న పదిమంది సీఆర్పీఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున హతమార్చారని, నాటి నుంచి అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రజల రక్షణ విషయంలో అందుబాటులో ఉండి ప్రమాదాలను అరికడుతున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏసీపీలు భీంశర్మ సీఐలు ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వేణు, ఎస్సైలు నరేష్, నవీన్ కుమార్, శ్రవణ్ కుమార్, జిల్లా పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ రైతు పక్షపాతి ప్రభుత్వం : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- పార్టీలో పాతవారికే సింహభాగం
- నియోజకవర్గ అభివృద్ధియే ఎజెండా



నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతి ప్రభుత్వం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ వ్యవసా య మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడి యం కావ్య, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమవారం మార్కెట్ యార్డులో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనపాలకవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, వైస్‌చైర్మన్ కొల్లూరి నరసింహులు మార్కెట్ డైరెక్టర్‌లను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించి వారిని అభినందించారు. అంతకుముందు స్థానిక ఆర్టీసీ చౌరస్తా నుండి నెహ్రూ పార్క్ మీదుగా మార్కెట్ యార్డ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అమాయకులైన విద్యార్థులను, నిరుద్యోగులను అడ్డుపెట్టుకుని అనవసరమైన ఆందోళనలు చేస్తూ వారిని పెడదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పైన, సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ, బీఆర్ఎస్ ముప్పేట దాడి చేయడం సరికాదని అన్నారు. 10 ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏ ఒక్క గ్రూప్ 1, డిఎస్సి నిర్వహించకుండా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్ లో హరీష్ రావు, కేటీఆర్ మధ్య పోటీ ఏర్పడిందన్నారు. పేపర్లలో, టీవీ ఛానల్ లో పోటీ పడి మరి పెయిడ్ ఆర్టికల్స్ రాయించుకుంటున్నారని అన్నారు. ఒకరిని చూసి ఒకరు ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు.

పదేళ్లలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను దోచుకుందన్నారు. 2014లో కేసీఆర్ కుటుంబం ఆస్తులు ఎన్ని.... ఈ రోజు మీ ఆస్తులు ఎన్ని బయట పెట్టాలని అన్నారు. మీరు నిజాయితీపరులు అయితే.... తెలంగాణ ప్రజల మీద మీకు ప్రేమ ఉంటే వెంటనే ఆస్తుల వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం బిజెపి కేంద్రం నుండి నిధులు తీసుకురాకుండా రోడ్లపై ఉంటే లాభమేంటన్నారు. మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి మీరు తీసుకువచ్చింది ఏంటో చెప్పాలన్నారు. నిరుద్యోగులను ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు అర్థం చేసుకుంటారని అన్నారు. జనగామ జిల్లా ఒకప్పుడు వర్షాలు లేక కరువుప్రాంతంగా ప్రజలు అలమటిస్తూ ఉండేదన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు.జనగామ జిల్లాకు దేవాదుల ద్వారా నీళ్ల తెచ్చేందుకు తాను 2003లో బాటలు వేసామన్నారు. ఆ ప్రయత్నమే నేడు జనగామ జిల్లాను దేవాదుల ద్వారా సస్యశ్యామలం చేస్తుందన్నారు. జనగామలో ఎక్కడికి వెళ్లినా పచ్చని పంటలు స్వాగతం పలుకుతున్నాయన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు సుదీర్ఘ ప్రాంతాల నుండి రైతులు వస్తారని వారికి రూ.5 భోజనం వసతి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రైతుల విశ్రాంతి భవనాలను రిపేరు చేయించాలన్నారు. మార్కెట్ యార్డ్ లోని అంతర్గత రోడ్లను రిపేర్ చేయించాలని సూచించారు.

ప్రజా పాలనలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు : ఎంపీ కావ్య

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఎంపీ కడియం కావ్య అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులు ప్రజలు అనేక అవస్థలు పడ్డారన్నారు. తెలంగాణలో ఎన్నడూలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీ ద్వారా పదివేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన అందించిందన్నారు.ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలను చెబుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.

తెలంగాణ ప్రజలను మోసం చేసిన కేసీఆర్ : కొమ్మూరి

పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలను కెసిఆర్ మోసం చేసి దోచుకున్నారని ఆరోపించారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మార్కెట్ కమిటీ చైర్మన్ బనకశివరాజు యాదవ్ వైస్ చైర్మన్ సభ్యులను కొమ్మూరి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ పాలనలో జరిగిన అవినీతి దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజమౌళి, మహేందర్ రెడ్డి, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దష్టి పెట్టాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను పరిష్కరించడానికి వివిధ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్‌లతో కలిసి కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వివిధ రకాల వినతులను తెలుసుకొని సత్వర పరిష్కారానికై సంబంధిత అధికారులకు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకొని వస్తారనివారి వినతులను వీలైనంత త్వరగా అధికారులు పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతీశాఖ వారీగా, అలాగే మండలాల వారీగా జిల్లా అధికారులను, తహసీల్దార్ లను ఎన్ని దరఖాస్తు లు పెండింగ్ ఉన్నాయి, అందుకు గల కారణాలను అడిగి తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఎల్, ఆర్. ఎస్ దరఖాస్తు ల గురించి తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్, పంచాయతీ సెక్రటరీలతో కో-ఆర్డినేట్ చేసు కొని మొదటి ప్రాధాన్యత పనిగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పూర్తి చే యాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 40 దరఖాస్తులు రాగా అందులో కొన్ని వినతుల వివరాలు ఇలా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కొమురయ్య,వెంకన్న వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మా భూములకు హద్దులు పెట్టాలి

- కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం యాదగిరి



నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూములకు హద్దులు పెట్టాలి అని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామంలో దళితులకు కేటాయించిన భూములకు హద్దులు పెట్టాలని కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం గడ్డం యాదగిరి మాట్లాడుతూ దేవరుప్పుల మండలంలో చిన్నమడూరు గ్రామంలో దళితులకు 2009 సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు 62 కుటుంబాలకు 38ఎకరాల భూమిని గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు.ఆ భూమిని ఇప్పటివరకు దళితుల మైన మే ముసాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తాం అని తెలిపారు. ఆ భూమిని ఉమ్మడిగా వ్యవసాయం చేసుకుంటున్నాము అన్నారు. భూమిపై కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్నుపడిందన్నారు. ఈ భూమిని వారు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.

తమ భూములను ఆక్రమించుకోకుండా ఉండేందుకు హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు గడ్డం ఎల్ల య్య, దుబ్బాక శ్రీనివాస్, మేడపోయే నర్సయ్య, భాష పాక సోమయ్య తదితరు లు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే గ్రూప్-1పరీక్ష నిర్వహించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-జనగామ

జీవో నెం.29ని రద్దు చేసి పాత పద్ధతిలోనే గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలి అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ దాసగాని సుమ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానికఆర్టీసీ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేయాలని జీవో నెం.29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్సర్ బుక్లెట్లో యూపీఎస్సీ తరహాలోనే ప్రిలిమ్స్ హాల్ టికెట్ నెంబర్ ముద్రించి ఆయా అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1అభ్యర్థుల సమస్యలను పరిష్కారం చేసి ఎలాంటి వివాదాలు లేకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలి డిమాండ్ చేశారు. గ్రూప్-1 అభ్యర్థుల సందేహాలను టీజీపీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వం నివత్తి చేయాలి అని అన్నారు. గ్రూప్-1అభ్యర్థులపై లాఠీచార్జి ను ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

రాష్ట్రంలో జీవోనెం.55 ప్రకారమే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని కోర్టు కేసులు లేకుండా అభ్యర్థులందరీ సమస్యలు పరిష్కరించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రస్తుతం అవలంబిస్తున్న జీవో 29 ప్రకారం జనరల్ కోటాలో ఎంపికైన రిజర్వ్ అభ్యర్థిలకి జనరల్ కోటాలో పరిగణించకుండా రిజర్వ్ కోటాలో పరిగణించి ఇతర అభ్యర్థులు నష్ట పోకుండా ఈసమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ పోరాటం చేస్తున్న అభ్యర్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం లాఠీ చార్జ్ చేయడం అమానుషమని ఖండించారు. విద్య రంగ సమస్యల పరిష్కారం చేయకుండా మొండి వైఖరి గా వ్యవహరిస్తే కాంగ్రెస్ ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్ లో, నియోజకవర్గ ఇన్చార్జిల ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్, పొదల లవకుమార్, మామిడాల రమేష్, ఆర్య శ్రీనాథ్, కీర్తన, మానస, మురళి స్నేహ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో సత్తాచాటిన బాలికలు



నవతెలంగాణ-లింగాలఘణపురం

ఈనెల18,19 తేదీ లలో ఎస్‌జిటి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ లో 14 ఏళ్లలోపు బాలికల విభాగం వాలిబాల్ పోటీలో సత్తాచాటి ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున పేర్కొన్నారు. విద్యార్థులు భవానీ, రష్మితలు టీంను ఉపాధ్యాయులు అభినందించారు.

అంగన్‌వాడికి వెలుగు యూత్ సొసైటీ సహకారం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రఘునాథ్‌పల్లి రైల్వేస్టేషన్ పరిధిలోగల అంగన్వాడి కేంద్రంలోకి ఇటీవల పాములు రావడంతో అంగన్ వాడి టీచర్ తాళ్లపల్లి అరుణ వెలుగు యూత్ సొసైటీ సంప్రదించారు. దీనికి స్పందించిన వెలుగు యూత్ సొసైటీ సభ్యులు కలిసి, అంగన్‌వాడికి ప్రధాన గుమ్మానికి మెష్‌డోర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గండికోట రవీందర్, పల్లపు మురళి, అన్నెపు శ్రీ కాంత్, వరదాడి విక్రమ్, సూర శ్రీకాంత్, గండికోట నవీన్, సంపంగి నరేందర్, పాల్గొన్నారు.

కుట్టు మిషన్ సైకిల్ పంపిణీ



నవతెలంగాణ-కొడకండ్ల

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబమైన మండల కేంద్రం చెందిన పల్లె యాకలక్ష్మికి కుట్టు మిషన్, కడగుట్ట గ్రామపంచాయతీకి చెందిన ధారావత్ శిరీష ఆరవ తరగతి విద్యార్థినికి సైకిల్‌ను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలైన వారికి చేయూతనివ్వాలని లక్ష్యంతో కుట్టు మిషన్, సైకిల్‌ను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి గాజుల రాములు కోశాధికారి నేతి కొండయ్య లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ-నర్మెట్ట

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎస్సై నైనాల నాగేష్ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తా లో అమర వీరుల స్థూపం వద్ద అమరవీరులను స్మరించుకొని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజు

నవతెలంగాణ-పాలకుర్తి

మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వల్మీడీ గ్రామానికి చెందిన వీరమల్ల రాజు ను నియమిస్తూ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య జిల్లా అధ్యక్షుడు సారంగపాణి లు నియమిస్తూ సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కొవ్వొత్తుల ప్రదర్శన



నవతెలంగాణ-కొడకండ్ల

పోలీస్ అమరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ఎస్సై చింతరాజు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పోలీస్ అమరుల స్థూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి అమరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఎర్రజెండానే మార్గం..

పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజల సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే పరిష్కారం మవుతాయని సీపీఐ(ఎం) మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని జ్యోతి బసు నగర్ శాఖ మహాసభలు షేర్ల శ్రీనివాస్, దీటి సుజాతల అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం మతకలహాలు సృష్టించి అరాచకానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పేదలకు సౌకర్యాలు కల్పించడంలో విఫలం చెందిందని ఆరోపించారు. అకాల వర్షానికి నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం అందించడంలో జాప్యం తగదని హితవు పలికారు. ఈమహాసభలోపార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య, డి.హేమానాయక్, రావుల రాజులు పాల్గొని ప్రసంగించారు. శాఖ కార్యదర్శిగా షేర్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా ఖాజాబీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను ముందుంచాలి

డీఎంహెచ్‌వో డాక్టర్ జి.మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్



జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను ముందంజలో ఉంచాలని డీఎంహెచ్‌వో డాక్టర్ జి మురళీధర్ తెలిపారు. సోమవారం ఐడీ వోసలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ జి.మురళీధర్ మహబూబాబాద్ డివిజన్ పరిధిలోని వైద్యాధికారులకు, పల్లె దావఖాన వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలకు జాతీయ కార్యక్రమాలపైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమం అమలులో జిల్లా వెనుక బడి ఉందని, కార్యక్రమ అమలులో అలసత్వం వహించిన సిబ్బందిపైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. జిల్లాలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాలలో నమోదు చేయాలని, మొదటి రెండు పరీక్షలు వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్‌లు జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కి పంపించాలన్నారు. గర్భిణీ స్త్రీలను పంపడానికి 102 వాహనంలో తీసుకువెళ్లాలని తెలిపారు. సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయాలని, సిజేరియన్ ప్రసవాలను తగ్గించాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. కీటక జనత వ్యాధులైన మలేరియా, చికెన్ గునియా, డెంగు ఫైలేరియా, దోమల వల్ల వ్యాపిస్తాయని వాటిని అరికట్టడానికి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమీల, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డిప్యూటీ డెమో కె.ప్రసాద్, కేవీరాజు, గీత, పురుషోత్తం, శారద హెల్త్ ఎడ్యుకేటర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డీపీవో రుక్మద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, రాజకుమార్ డీడీఎంలు పాల్గొన్నారు.

అయోడిన్ లోపంతో అనేక రుగ్మతలు..

అయోడిన్ లోపంతో అనేక రుగ్మతలు వస్తాయని వాటిని నివారించుకోవడానికి జాగ్రత్తగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్ తెలిపారు. సోమవారం అయోడిన్ లోపల రుగ్మతల నివారణ దినోత్సవం, మహబూబాబాద్ పట్టణంలో స్థానిక వికాస్ జూనియర్ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు, అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ మిగతా హెల్త్ ఆఫీసర్స్ హాజరై విజయవంతం చేశారు. అనంతరం డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ కేవలం అయోడైజ్‌డ్ ఉప్పును వాడండి ఉప్పును ఐదు గ్రాములు మించకుండా వాడండని, అయోడిన్ లోపం వలన థైరాయిడ్ మతిమరుపు బుద్ధిమాంద్యం శారీరక రుగ్మతలు వస్తాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలలో పిండం వృద్ధి చెందకపోవడం, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండకపోవడం గర్భస్రావాలు జరగడం వంటివి జరుగుతున్నాయని, అందుకే ముందు జాగ్రత్తగా అయోడైజ్‌డ్ ఉప్పును తీసుకున్నట్లయితే చక్కటి ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది రామకృష్ణ ప్రసాద్, కళాశాల అధ్యా పకులు, సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రుణమాఫీ మోసం.. రైతు భరోసా బోగస్..

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-కురవి



రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే గద్దె దిగాలని, ఎన్నికల హామీ అమలు చేయాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ డిమాండ్ చేశారు. రైతు భరోసా ప్రస్తుత ఖరీఫ్‌కు ఇవ్వలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన ప్రకటనకు నిరసనగా కురవి మండల కేంద్రంలోని గుడి చౌరస్తా వద్ద సోమవారం బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల చెప్పడాన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీసినట్లు రుజువైందని దుయ్యబట్టారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ సాక్షిగా రైతులకు డిసెంబర్ 9 నాటికి 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీ కోసం రూ.30వేల కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, సొసైటీ కురవి చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామచంద్రయ్య, మాజీ ఆలయ చైర్మన్ బాధావత్ రాజునాయక్, మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, నూతక్కి నరసింహారావు, నామ సైదులు, రాములాల్, ఉమ్మడి మండలంలోని మాజీ సర్పంచ్‌లు, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కరుణాకర్ నియామకం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహబూబాబాద్‌కు చెందిన గుండెపాక కరుణాకర్ నియామకమయ్యారు. టీపీసీసీ ప్రచార కమిటీ అధ్యక్షుడు మధు యాష్కీగౌడ్ క్యాంపు ఆఫీస్‌లో గుండెపాక కరుణాకర్ నియామక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా కరుణాకర్ మాట్లాడారు. 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి టీపీసీసీ ప్రచార కమిటీలో మధు యాష్కీ గౌడ్ (తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్)తో రాబోయే గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్‌గా అవకాశం కల్పించారన్నారు. ఈకార్యక్రమంలో ఏఐసీసీ ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్ అంబర్‌పేట్ శ్రీనివాస్‌యాదవ్, టీపీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యుడు సలీం, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విక్రమార్క, గుండెపాక ప్రభాకర్, సీనియర్ నాయకులు శివరాం, పెండ్యాల రాజేష్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

నవతెలంగాణ-చిన్నగూడూరు

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సీజీఆర్ఎఫ్) చైర్మన్ ఎన్‌వీ వేణుగోపాల్‌చారి తెలిపారు. స్థానిక విద్యుత్‌శాఖ ప్రాంగణంలో సోమవారం విద్యుత్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వినియోగదారులు తమ సమస్యలపై ఆయనకు వినతిపత్రాలు అందజేశారు. వీటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆయన సూచించారు. విద్యుత్ మీటర్ రీడింగ్‌లను సకాలంలో తీయాల్సి ఉందన్నారు. సమస్యలను స్థానిక అధికారులు పరిష్కరించనప్పుడు తగిన ఆధారాలతో ఫోరం దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకురావాలన్నారు. అప్పుడు సేవల్లో జాప్యానికి పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఫోరంలో కేసులు వేయడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన పనిలేదన్నారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ రమేష్, ఫైనాన్స్ మెంబర్ చరందాస్, ఇండిపెండెంట్ నెంబర్ రామారావు, ఎస్ఈ నరేష్, మధుసూదన్, ఏఈ నవ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పినిరెడ్డిగూడెం సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని పినిరెడ్డిగూడెం సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా వంగూరి కొండయ్య, సహాయ కార్యదర్శిగా బానోత్ నరేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన ఆపార్టీ శాఖ మహాసభలో 15 మందితో కమిటీని ఎన్ను కున్నారు. కాగా కొండయ్య గత 18 సంవత్సరాలుగా పార్టీలో చురుగ్గా పాల్గొంటూ డీవైఎఫ్ఐ ఇల్లందు డివిజన్ అధ్యక్షులుగా, జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు గాను కొనసాగుతున్నారు. నరేష్ డీవైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులుగాను, గ్రామ శాఖ అధ్యక్షులుగాను గత కొంతకాలం నుంచి పనులు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మ కంతో శాఖ బాధ్యతలను అప్పగించిన పార్టీ జిల్లా, మండల, శాఖ కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లి గ్రామంలో పార్టీ విస్తీర్ణకు మరింత కృషి చేస్తామన్నారు. ఈఎన్నికలు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, మండల కార్యదర్శి కందునూరు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, దాసరి వెంకటయ్య, వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, అలువాల సత్యవతి, ఇమ్మడి గోవింద్, చింత ఎల్లయ్య, శాఖ కమిటీ సభ్యులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈసోమవారం, తొర్రూరు మండలం కంఠాయిపాలెం, గ్రామంకు చెందిన కొండ భారతమ్మ తన భూమి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించవలసిందిగా దరఖాస్తు చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన, బోయిన శంకరయ్య తనకు పక్షవాతం వచ్చిందని సదరం సర్టిఫికెట్ ఇప్పించుటకు కోరియున్నారు. మహబూబాబాద్ పట్టణం కంకరబోర్డు, ఆహ్మదిబిన్ మహమ్మద్, నూతన పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేశారు. నెల్లికుదురు మండలం, రావిరాల గ్రామానికి చెందిన దొంగర శ్రీలత తనకు బోధ కాలు ఉందని పెన్షన్ మంజూరికి దరఖాస్తు చేసుకున్నారు. ఇస్లావత్ తండాకు చెందిన, కిషన్, రుణమాఫీ పథకంలో తనకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశారు.ఇలా రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసా య శాఖ, దివ్యాంగుల సంక్షేమ శాఖ, తదితర విభాగాలకు చెందిన (114)దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు, దరఖాస్తులను సంబంధిత విభాగాల అధికారులకు పంపి పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించుటకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసిం హమూర్తి, డీసీవో వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిప్యూటీ జడ్పీ సీఈవో నర్మద, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఓ విజయనిర్మల, డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, ఈఈ ఆర్అండ్‌బీ భీమ్లా నాయక్, డీఈవో రాజేశ్వర్, డీవీహెచ్‌వో డాక్టర్ కిరణ్‌కుమార్, ఎడీ హార్టికల్చర్ జి.మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జన్నపురెడ్డి సోమిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ పది సంవత్సరాలు నియంతలా వ్యవహరించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చడానికి కాంగ్రెస్‌ను గెలిపించడానికి సీపీఐ(ఎం) పార్టీ ఎంతో కృషి చేసిందని, హామీలను అమలు చేయకపోతే సహించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేసి మాట నిలబెట్టుకోవాలన్నారు. లేని ఎడల రానున్న రోజుల్లో ప్రజలను, ప్రజాస్వామిక వాదులను కలుపుకొని పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ.యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కమిటీ సభ్యులు గుద్దేటి సాయిమల్లు, మర్క సాంబయ్య, జమ్ముల శ్రీనివాస్, డొనక దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండానే మార్గం..



ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమాలు తప్పవు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

పేద ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే అది ఎర్రజెండాతోనే మార్గమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునిగంటి రాజన్న అన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ మహాసభను తోట యాకన్న అధ్యక్షతన సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజల్ని మరొక్కసారి మోసం చేయడానికి కుట్రలు పన్నుతున్నాయన్నారు. రైతులకు రావాల్సిన రైతు బంధు పథకాన్ని పేరు మార్చిడి చేసి రైతు భరోసా పేరుతో రైతులకు డబ్బులు వేయడంలో వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ(ఎం) పార్టీ నెల్లికుదురు గ్రామ శాఖ కార్యదర్శిగా తోట యాకన్నను ఏకాగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు. మండల నాయకులు ఈసంపెల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్, నలమస యాకాంతం, గణపురం ఎల్లయ్య, నరసయ్య, అరుణ్, రమేష్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళి

జిల్లా పోలీస్ కార్యాలయంలో నివాళులర్పించిన కలెక్టర్, ఎస్పీ, అధికారులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ కమాండర్ అనిల్ ఆధ్వర్యంలో స్మృతిపరేడ్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి మహబూ బాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 214 మంది పోలీస్ అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారని, ఈపోలీస్ అమర వీరుల త్యాగాలను మనమందరం అనుక్షణం సంస్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈనెల 21 నుండి వారం రోజులపాటు పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య దేశ వ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారుల పేర్లు చదివి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరులకు ఏం చేసినా రుణం తీర్చుకోలేమని, పోలీసులు ప్రజలకు చేసే సేవలను కొనియాడారు. దేశ గౌరవ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసులు




తమతోటి జవాన్ల కార్యసాధనకు ప్రేరణలవుతారని, వీరు దేశ ఔనత్యాన్ని, వైభవాన్ని, ఆత్మ గౌరవాన్ని నిలబట్టగలుగుతారన్నారు. 1960 జనవరిలో జరిగిన రాష్ట్రాల పోలీస్ ఇన్‌సపెక్టర్ల జనరళ్ల సమావేశంలో ప్రతి అక్టోబర్ 21ని పోలీసు అమర వీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) గా పాటిం చాలని నిర్ణయించారు. నాటి నుండి అక్టోబర్ 21వ తేదిన పోలీస్ సంస్మర ణదినం (ఫ్లాగ్ డే)గా జరుపుకుంటున్నామన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఇటీవల వచ్చిన వరదలలో ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజలను రక్షించారాని కొని యాడారు.. అనంతరం జిల్లా కలెక్టర్ , ఎస్పీ అధికారులు, పోలీస్ అధికారులు అమర వీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్చం ఉంచి నివాళులు అర్పించారు.

నూతన ఉపాధ్యాయులకు ఐడీ నెంబర్స్ వెంటనే ఇవ్వాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లాలో డీఎస్సీ-2024లో ఎంపిక కాబడిన నూతన ఉపాధ్యాయులకు ట్రెజరీ ఎంప్లాయిస్ ఐడీ నెంబర్లను ప్రాన్ నెంబర్లను వెంటనే కేటాయించాలని జిల్లా ఖజానా అధికారి సత్యనారాయణకి టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ మెమోరాండం ఇచ్చారు. ఈసందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ డీఎస్సీ-2024 ద్వారా జిల్లాలో 362 మంది ఉపాధ్యాయులుగా నియామకమయ్యారని, వారి వేతనాలు చెల్లించాలంటే ఎంప్లాయిస్ ఐడీ, ప్రాన్ నంబర్స్ ఎస్‌టీవోలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కాని ఎస్‌టీవో కార్యాలయాలలో కొంతమంది డబ్బులు డిమాండ్ చేస్తూ ఆలస్యం చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఎవరి విధులు వారు నిర్వర్తించాల్సి ఉంటుందని, కావున ఎస్‌టీవో కార్యాలయాలలో ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ఆలస్యం చేయకుండా నూతన ఉపాధ్యాయులకు ఎంప్లాయిస్ ఐడీలను, ప్రాన్ నంబర్లను కేటాయించాలని, డబ్బులు డిమాండ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లేనిచో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో డీటీవో కార్యాలయం ఎదుట పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ మండల అధ్యక్షులు జి.సంజీవ, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, కె.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 28న చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల కమిటీ అధ్యక్షుడు పంజాల ఉపేందర్

నవతెలంగాణ-తొర్రూరు

2024-26 సంవత్సరానికి గాను తొర్రూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఈనెల 28న నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిటీ అధ్యక్షులు పంజాల ఉపేందర్ సోమవారం తెలిపారు. ఆదివారం రాత్రి జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వివరాలను ప్రకటించారు. ఈనెల 23న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఇదే రోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత నామినేషన్ పత్రాల పరిశీలన అనంతరం నామినేషన్ వేసిన అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తామన్నారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, అదేరోజు సాయంత్రం 6 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామన్నారు. 28న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఓట్ల లెక్కింపు చేసి ఇదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఫలితాలు వెల్లడిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు అనుమాండ్ల మోహన్‌రెడ్డి, గోపారపు నాగేశ్వరరావు, సంకటాల సోమేశ్వర్, మన్నూరి ఉమా, గుండాల నరసయ్య, తోట శ్రీనివాస్, వజినపల్లి అనిల్ కుమార్, బిజ్జాల అనిల్‌లు పాల్గొన్నారు.





పోలీస్ అమరుల ఆశయాలను కొనసాగించాలి

అమరవీరులకు జోహార్లు.. కొవ్వొత్తుల ర్యాలీ..

ఎస్సై చిర్రా రమేష్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించినట్లు ఎస్సై చిర్రమేష్ బాబు తెలిపారు. సోమవారం అంబేద్కర్ సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ వరకు సిబ్బంది ప్రజలతో కలిసి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం కోసం సమాజ అభివృద్ధి, దేశ ప్రజల క్షేమం కోసం పోలీసులు ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రాణాలు అర్పించిన పోలీసులకు జోహార్లని నినాదాలు చేసుకుంటూ పోలీస్‌స్టేషన్ కు ప్రజలతో కలిసి వచ్చినట్లు తెలిపారు. అనంతరం ప్రాణాలను అర్పించిన అమరులు పోలీసులు ఆశయాలను కొనసాగించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని, ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై యాకయ్య, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, రవీందర్, కానిస్టేబుల్ మస్కాపురి యాకయ్య, సత్యనారాయణ, రమ, చారి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సేవలు వెలకట్టలేనివి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాంశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్ పోలీస్ అమర వీరుల త్యాగాలు భావితరాలు ఎప్పటికీ స్మరించుకోవాలని గురుకుల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బొట్టు రమేష్ విద్యార్థినివిద్యార్థులకు పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ట్రైబల్ వేల్ఫేర్ గురుకుల పాఠశాలలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమానికి ఎస్సై మురళీధర్‌రాజ్‌లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ సుజాత వైస్ ప్రిన్సిపాల్ సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరూ స్మరించుకుంటూ బాధ్యతాయుతంగా సమాజంలో జీవించాలన్నారు. అనంతరం ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు డయల్ 100, సైబర్ నేరాలు, 1098, 1930.షీటీమ్స్ వంటి సేవలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కేసముద్రం మండల కమిటీ వారు నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయమని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. .ఈకార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్. గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు లచ్చిరామ్, రవి, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వాణి. సంధ్య, అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ జె.నరేష్

రూ.51 లక్షలతో సర్వీస్ ప్రారంభం



నవతెలంగాణ-నెల్లికుదురు

నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ జె.నరేష్ తెలిపాడు. సోమవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో ఆరున్నర కిలోమీటర్ల పొడవు 33 కేవీ లైన్, బ్రేకర్ సర్వీస్‌లను తొర్రూర్ డీఈ మధుసూదన్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సింగల్ సర్వీస్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు మండల ప్రజలకు నూతన లైన్‌తో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.

పార్వతమ్మ గూడెంలో పొలంబాట..

మండలంలోని పార్వతమ్మ గూడెంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించి రైతులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో విద్యుత్ అధికారులు చలపతిరావు, రమేష్‌కుమార్ మోహన్‌రావు, శ్రీనివాసరావు, సింధుజ, రాజిరెడ్డి, హరీష్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల ఓబీసీ చైర్మన్‌గా హరికృష్ణ నియామకం

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలోని చిన్న నాగారం గ్రామానికి చెందిన మరద హరికృష్ణగౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్‌గా నియామకమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండల పార్టీ ఓబిసి చైర్మన్‌గా నియమించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన కృషి చేస్తానని కోరుతూ ఈనియామక పత్రం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షునిగా బొల్లం ఎల్లయ్య నియామకం..

నవతెలంగాణ-నెల్లికుదురు



సీఐటీయూ అనుబంధం సంఘం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా నెల్లికుదురు మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన బొల్లం ఎల్లయ్యను నియమించినట్లు ఆసంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నందుకుగాను, యూనియన్‌కు అందిస్తున్న సేవలను గుర్తించి పదవీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ నూతన జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లయ్య మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలు గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలపై పోరాటం చేసింది సీఐటీయూనేనని అన్నారు. మునుముందు గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ద్వారా పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. తన సేవలను గుర్తించి పదవీ అప్ప చెప్పిన నాయకులకులకు వెంకటయ్య, కుంట ఉపేందర్ బండ్ల, అప్పిరెడ్డి, సుధాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రంగాయ చెరువు రిజర్వాయర్ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు రైతుల ధర్నా

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలోని నల్లబెల్లి మండలం గోవిందాపూర్ శివారులోని రంగాయ ఎర్రాయ చెరువులను కలిపి రిజర్వాయర్ చేసే ప్రతిపాదనను ఉపసంహరిం చుకోవాలని కోరుతూ, రంగాయ చెరువు నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో రైతులు వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు 15నిమిషాలు సోమవారం ధర్నా చేశారు. గోవిందాపూర్ శివారులోని ఈ రెండు చెరువులను రిజర్వాయర్ చేయడం వల్ల 8గ్రామాలు 5000పైగా ఎకరాలు పదివేల కుటుంబాలు నిరాశ్రయులవుతారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం నిలిపేసి ఆదివాసి దళిత గిరిజన ప్రజలను ఆదుకో వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనం తరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరికి రత్నం, లావుడియా తిరుపతి, తడక కోమల, ప్రతాప్, బాదావత్ బాలు, గుండెబోయిన తిరుపతి, సదయ్య సాంబయ్య, మునిగాల రమేష్, జక్కుల పుష్పమ్మ కొట్టం మమత, అంబాలి పాల్గొన్నారు.

నరకప్రాయం..ఈ దారిపై ప్రయాణం

టెండర్లు వేసి రెండేళ్లయినా పూర్తి కాని పనులు

ఇబ్బందుల్లో వాహనదారులు

నవతెలంగాణ-మంగపేట

ఒక ప్రాంతం అభివద్ధి చెందిందా లేదా అనేది రవాణా వ్యవస్థలో ప్రధానమైన రహదారులను చూస్తే అర్ధ మవుతుంది. ప్రజల జీవన వ్యవస్థలో రహదారుల పాత్ర ముఖ్య భూమిక పోషిస్తుంది. సమాచార వ్యవస్థలో ప్రాథమిక అంశమైన పేపరు నుంచి పాలు, పెరుగు, పప్పులు, ఉప్పులు కూరగాయలు మొదలుకుని మనిషికి అత్యవసర సేవలైన వైద్యం వరకు ఏది సకాలంలో అందాలన్న రోడ్లు బాగుంటేనే సాధ్యమవుతుంది.

మానవుని గమ్య స్థానం ఏదైనా జీవనయానం రోడ్డు లేకుండా ముందుకు సాగదనేది జగమెరిగిన సత్యం. అంతటి ప్రాధాన్యత అవసరం ఉన్న రోడ్లు మండలంలో అత్యంత దయనీయంగా తయారయ్యాయి. మంగపేట మండల కేంద్రం నుండి ఏటూరునాగరం వరకు గల సుమారు 15కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారిపై ప్రజా రవాణా నరక ప్రాయంగా మారింది. అడుగడుగునా





అడుగులోతు గుంతలతో ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం అధికారుల అలసత్వం వెరసి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యింది ఏటూరునాగారం భూర్గంపహాడ్ ప్రధాన రహదారి పరిస్థితి. మండలంలోని రాజుపేట గ్రామం నుండి మంగపేట మీదుగా ఏటూరునాగారం వరకు రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయి రెండు సంవత్సరాలు గడిచినా నేటి వరకు రోడ్డు పనులు పూర్తి కాలేదు. సుమారు 6 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులను దక్కించుకున్న సాయిదత్త కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్లు రాజుపేట గ్రామం నుండి మంగపేట వరకు రోడ్డు పనులు చేసినప్పటికీ మంగపేట నుండి ఏటూరునాగారం వరకు గల సుమారు 60 శాతం పనులు ఇంకా పూర్తి చేయనే లేదు. దీనితో బారి వాహనాలు, అధికలోడుతో వెళ్లే లారీల వలన రోడ్డు పూర్తి స్థాయిలో ధ్వంసం అవుతుంది. మంగపేట నుండి 15 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఏటూరునాగరం వెళ్లడానికి సుమారు 45నిమిషాల సమయం పడుతుందంటే రోడ్డు ఎంతలా ధ్వంసం అయ్యిందో అర్థం చేసుకోవచ్చు. గర్భిణీ స్త్రీలు, తీవ్ర అనారోగ్యంతో భాద పడే వారు అత్యవసర వైద్య సేవల కోసం ఏటూరునాగారంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుందని, ఈ గుంతల రోడ్డుపై ప్రయాణించి ఆసుపత్రికి చేరుకునే లోపే జరగవలసిన నష్టం జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. జీవనోపాధి కోసం మంగపేట నుండి ఏటూరునాగరం ఏటూరునాగారం నుండి మంగపేటకు ఆటోలు నడుపుకునే ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనాలపై కూలి పనులకు వెళ్లే కూలీలు గుంతలు పడిన రోడ్డుపై తమ వాహనాలు నడపడం వలన చెడిపోతున్నాయని మరమ్మత్తు చేయించుకోవడానికి అప్పుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించిన అనేక మంది రోడ్డుపై ఉన్న గుంతలలో పడి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు అనేకం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గుంతల మూలంగా పెద్ద ప్రమాదం జరిగి ప్రజల ప్రాణాలు పోయే వరకు అధికారులు స్పందించేలా లేరని స్థానిక ప్రజలు అధికారుల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులను ప్రారంభించాలని పనులు ప్రారంభం అయ్యే లోపు గుంతలను పూడ్చి వేయాలని వాహన దారులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మామునూరు పోలీస్ స్టేషన్‌లో సీపీ తనిఖీ

నవతెలంగాణ-వరంగల్



మామునూరు పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులతో పాటు పెండింగ్ ఫైల్స్, పలు దర్యాప్తులో ఉన్న కేసు వివరాలను పోలీస్ కమిషనర్ ఇన్స్పెక్టర్ రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిస రాలను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనం తరం నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్లపై పోలీస్ కమిషనర్ సూచనలు చేశారు.

డయాలసిస్ సెంటర్‌ను ఓపెన్ చేయాలి

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలో డయాలసిస్ సెంటర్‌ను ఓపెన్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్లాయయ ఏఓ రాజ్‌కుమార్‌కు ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ అంజాద్ బాషా పాల్గొని మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేసి రెండేండ్లు గడుస్తున్నా సెంటర్లో పరికరాలు ఉండి ఉద్యోగులు లేక వందలాది మంది రోగులు వరంగల్ నగరానికి పోలేక మార్గమధ్యంలో చనిపోతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ములుగు జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని డయాలసిస్ సెంటర్‌ను ఓపెన్ చేసి రోగులకు వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బోడ రమేష్ మండల కమిటీ సభ్యురాలు కోయాడ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖి

నవతెలంగాణ-వాజేడు

భద్రాచలం నియోజకవర్గంలో పలు పంచాయతీలో సోమవారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాల గురించి, నేటికీ అమలుకు సాధ్యం కానీ రేషన్ కార్డులు,వద్ధాప్య పింఛన్ల చెప్పడం తప్ప, గ్రామాల్లో నెలకొన్న ఇతర సమస్యలపై



వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తే పట్టించుకోకపోవడంతో సమావేశానికి హాజరైన మహిళలు నిరాశకు గురయ్యారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే సమస్యలను వినకపోవడంతో మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఎలక్ట్రికల్ వాహనాలతో కాలుష్య నివారణ

నవతెలంగాణ- ములుగు (వెంకటాపూర్)

ఎలక్ట్రిక్ వాహనాలు వాడడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని వెంకటాపూర్ ఎస్హెచ్ఓ చల్ల రాజు, వావ్ ఈకో మోటర్ కంపెనీ డైరెక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం సాయంత్రం వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామ సమీపంలో గల రామప్ప దేవాలయ పరిసరాలలో వావ్ ఇకో మోటార్ బైక్ సక్సెస్ మీట్ , ఫ్రీస్యూటీ అచీవర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌హెచ్ఓ చల్లా రాజు, వావ్ ఈకో మోటార్స్ డైరెక్టర్ లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. ఇంధనం ధరలు క్రమంగా పెరుగుతున్నాయి దీని ఫలితంగా భారతదేశంలో విద్యుత్ వాహనాలకు డిమాండ్ పెరుగుతుందని, ఎలక్ట్రికల్ వెహికల్ వాడటం వలన నిర్వహణ ఖర్చులు తగ్గి శబ్ద, వాయు కాలుష్యం తగ్గించవచ్చన్నారు. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వెహికల్ రావడం ఆర్థికంగా ఆరోగ్యానికి మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బండి శీను వావ్ ఈకో మోటార్స్ అఫ్జ్ నర్స్ పాషా, సంజీవ్, ములుగు భూపాలపల్లి సీనియర్ అప్ లైనర్స్ చిర్ర గణేష్ ,కేశవులు , గంధం లక్ష్మణ్ కవిత, రమేష్ ,వంశీ, తిరుపతి పాల్గొన్నారు.

మిత్రునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మంగపేట

ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న మిత్రునికి మిత్రులు ఆర్థికసాయం అందించి ఆదుకున్నారు. మండలంలోని కమలాపురం జడ్పీ పాఠశాలలో 1992-93లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు. కమలాపురం గ్రామంలో ఉంటున్న తమ మిత్రుడు ఎంవిఏ నరసింహారావుకొంత కాలంగా ఊపిరి తిత్తుల సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకుని రూ.30వేలు సోమవారం కమలాపురం జడ్పీ పాఠశాల ఆవరణలో నరసింహారావుకు అందించి స్నేహం విలువను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి రమేష్, నల్లూరి నాగేశ్వర రావు,కోరుకొప్పుల శంకర్, బండారి లింగమూర్తి, వేమా రవి, టి రాంబాబు, వి రమేష్, టి చంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-రాయపర్తి

డ్వాక్రా సంఘం మహిళలు మహిళ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని హ్యూమెన్ హెచ్ యుబీ రావర్తి రమాదేవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీలో సిఎ పిరని యాకయ్య ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలను నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళలపై దాడులకు పాల్పడితే మహిళా చట్టాలు తమకు అండగా ఉంటాయని వివరించారు. గ్రామాల్లో డ్వాక్రా సంఘాల వారు ఆర్థిక సాధికారత సాధించడానికి తమ సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డ్వాక్రా సంఘాల లీడర్లు మహిళలు పాల్గొన్నారు.

రఘు మృతి పార్టీకి తీరని లోటు : సీతక్క

బాధిత కుటుంబానికి రూ.2లక్షల ఆర్థికసాయం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ఆర్నిశలు కాంగ్రెస్ పార్టీ అభివద్ధి కోసం కృషి చేసిన ముద్రబోయిన రఘు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరంలోని మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని షాపల్లి గ్రామంలో సోమవారం జరిగిన రఘు దశదినకర్మకు సీతక్క హాజరై అతని చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం అతని కుటుంబాన్ని పరా మర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రఘు



షాపెల్లి, దొడ్లకొండాయి, మల్యాల గ్రామాల ప్రజలకు పార్టీ తరపున అనేక సేవలు అందించారన్నారు. అతని కుటుంబానికి తక్షణ సహాయం కింద రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు జిల్లా నాయకులు ఇరుసవడ్ల వెంకన్న, గుండ్ల దేవేందర్ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థులకు దిశా నిర్దేశం చూపాలి

నవతెలంగాణ-రాయపర్తి

విద్యార్థులు చదివే విషయంలో, పరీక్షలు రాసే విధానంలో ఉపాధ్యాయులు వారికి దిశా నిర్దేశం చూపాలని ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిఇబి సెక్రటరీ వరంగల్ గారె కష్ణమూర్తి అన్నారు. వరంగల్ విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం మండలంలో సమ్మేటివ్ అసెస్మెంట్-వన్ పరీక్షలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కష్ణమూర్తి మాట్లాడుతూ.. కొండూరు కాంప్లెక్స్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండూరు, తిర్మలాయపల్లి, కేజీబీవీ బాలికల హాస్టల్ తో పాటు ఇతర పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. సమ్మెట్ అసెస్మెంట్ - వన్ పరీక్షను విద్యార్థులు సమర్థవంతంగా రాసేటట్లుగా ఉపాధ్యాయులు కషి చేయాలని కోరారు. పరీక్షలు రాయడం వలన విద్యార్థులు పరిణితి చెందుతారని, పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన వస్తుందని తెలిపారు. పరీక్షలు పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను క్రోడీకరించి విద్యార్థులకు పరీక్ష ఫలితాలను వెల్లడించి తగిన సూచనలు చేయాలని వ్యాఖ్యానించారు. ఫలితాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశాల్లో పరీక్ష ఫలితాల వివరాలు హాజరు శాతాన్ని తెలపాలని సూచించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మలత, తిరుమలాయపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సతీష్, రజినీకాంత్, మల్లేశం,స్పెషల్ ఆఫీసర్ కవిత,సీఆర్పీలు రమేష్ పాల్గొన్నారు.

రామప్పకు ప్రపంచ స్థాయిలో గుర్తింపుకు కృషి

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ- ములుగు

రామప్ప చరిత్రను, కాకతీయుల చరిత్రను గుర్తు చేస్తూ రామప్పను ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చేలా కృషి చేయాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా రామప్పలో నిర్వహించిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్-2024, యువ టూరిజం క్లబ్ వాలంటీర్స్ క్యాంప్-2024 ఏడో రోజు ట్రైనింగ్ ప్రోగ్రాం సోమవారం ముగిసింది. తెలంగాణ దేవాలయాలు-టూరిజంపై కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ విజయబాబు వివరించారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ



మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి ఆన్‌లైన్ ద్వారా మాట్లాడుతూ.. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, టూరిజం డిపార్ట్‌మెంట్ సర్వీస్ గురించి చెప్పారు. ములుగు అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ.. తెలంగాణ టూరిజం పర్యాటక స్థలాలు-వాటి విశిష్టత, ప్రపంచ పర్యాటక సంస్థలు, దేశీయ పర్యాటక సంస్థలు, రాష్ట్రీయ పర్యాటక డిపార్ట్‌మెంట్ల గురించి ఎవరెవరు ఎలాంటి కార్యక్రమాలు చేపడతారో చెప్పారు. టూరిజం ఎలా అభివృద్ధి చెందుతుంది అనే అంశాలపై వివరించారు. అనంతరం మంత్రి సీతక్క శిక్షణ శిబిరాన్ని సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి.. రామప్ప, కాకతీయుల చరిత్రల గురించి చెప్పారు. రామప్ప ప్రపంచ స్థాయికి ఏ విధంగా ఎదిగింది అని.. పాండురంగారావుని ప్రశంసిస్తూ పిల్లలకు ట్రైనింగ్ ద్వారా ఎలా నేర్చుకోవాలి అనే అంశాలపై మాట్లాడారు. మొదట ప్రొఫెసర్ పాండురంగారావు, డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ బొకేతో మంత్రి సీతక్కని సత్కరించారు. తర్వాత ప్రొఫెసర్ పాండురంగారావు దంపతులను మంత్రి సీతక్క సత్కరించారు.

అయోడిన్ ఉప్పుతో శారీరక మానసిక ఆరోగ్యం

ములుగు డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

అయోడిన్ ఉప్పు వల్ల మంచి శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందుతదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు. సోమవారం ములుగు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో క్లినికల్ హెచ్వోడీస్ (జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, పీడియాట్రిక్ ,ఆర్థోపెడిక్ ,ఈఎన్టి,)తో కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం కార్యక్రమం" నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు వల్ల లాభాలను వివరిస్తూ, మంచి శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందుతదని, సరైన పెరుగుదల ఉంటుందని, పిల్లలు చురుకుతనం, మంచి జ్ఞాపకశక్తి ,చదువు వయసుకు తగ్గ ప్రతిభను చూపుతారని వివరించారు. అయోడిన్ లోపం వల్ల గర్భస్రావం, మత శిశువు జననం, గొంతు వాపు ,అతి తక్కువ బరువుతో పుట్టే శిశువులు, మరుగుజ్జుతనం, బుద్ధి మాంద్యం మొదలగునవి పిల్లలలో గమనిస్తామని వివరించారు. ఈ అయోడిన్ ఉప్పు రుగ్మతల వల్ల కలిగే లాభనష్టాలను ప్రజలలో అవగాహన కార్యక్రమాల ద్వారా అయోడిన్ ఉప్పును ఉపయోగించేటట్లు చేయవచ్చునని డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్ ,జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ బిక్షపతి రావు, చంద్రశేఖర్ ,ఆర్థోపెడిక్ డాక్టర్ ప్రకాష్ ,పీడియాట్రిషన్ డాక్టర్ సుధాకర్ ,జనరల్ సర్జన్ డాక్టర్ వినయ్ బాబు, గైనిక్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషారాణి, జిల్లా అసంక్రమిక వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

పూడ్చినకాలువను వెంటనే పునరుద్ధరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడలోని ఊర చెరువుకు వెళ్లేదారిలో పూడ్చిన కెనాల్ కాలువను వెంటనే పునరుద్ధరించాలని సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి లో స్థానికులు ఫిర్యాదు చేశారు.అనంతరం వారు మాట్లాడారు. పర్వతగిరి రిజర్వాయర్ నుండి కల్లెడ ఊర చెరువుకు వెళ్లే కల్లెడ ఉన్న కెనాల్ కాలువ సర్వే నెంబర్ 41,40,38, భూమిల నుండి కెనాలి పూడ్చి వేసి రియల్ ఎస్టేట్ చేసి ప్లాట్స్ అమ్ముకున్నారని, గత నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల ఎస్సీ, బిసీ కాలనీలలో ఇండ్లకు వరద నీరు చేరి తీవ్ర ఇబ్బందులు పడటం జరిగిందని తెలిపారు. కెనాల్



కాలువను పూడ్చి ప్లాట్లు చేసిన వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని గతంలో కూడా పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆరో పించారు. మండల స్థాయి, అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారులకు వరకు ముడుపులు అందించిన విషయమై ప్రత్యేక విచారణ చేపట్టాలని జెడ్పీ సీఈవో రాంరెడ్డిని కోరగా వెంటనే ఎంక్వయిరీ చేసి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి త్వరలోనే పనులు చేపడు తామని చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల దగ్గర కెనాల్ కాల్వపై ప్లాట్లు కొన్న మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేయాలని ప్లాట్లు కొన్న బాధితులకు ప్రస్తుత మార్కెట్ విలువను బట్టి డబ్బు చెల్లించాలని కల్లెడ కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్, వడ్లకొండ రమేష్,మెడగాని యాకయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చర్చలకు వచ్చే సత్తా లేనప్పుడు సవాళ్లు చేయడ మెందుకు ?

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

చర్చలకు వచ్చే సత్తా లేనప్పుడు సవాళ్లు చేయడమెందుకని పర్వతగిరి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు విమర్శించారు. పర్వతగిరిలో సోమవారం కాంగ్రెస్ బీఆర్ఎస్ నేతల మధ్య డైలాగ్ వార్ జరిగింది. రైతు భరోసా ఇవ్వాలని ఆదివారం ధర్నాకు దిగిన నేపథ్యం లో బీఆర్ఎస్ నేతలను కించపరిచేలా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులకు ఆయన ఎదురు సవాల్ విసిరారు. పదేళ్లపాలనలో రైతులకు బీఆర్ఎస్ చేసిందేం లేదని..దమ్ముంటే పర్వతగిరి అంబేద్కర్ సెంటర్ వద్ద చర్చలకు రావాలని రెచ్చగొట్టిన కాంగ్రెస్ మండల



అధ్యక్షులు చేసిన సవాల్ స్వీకరించి బీఆర్ఎస్ రైతులకు చేసిన లబ్ధి వివరాలతో సహా చర్చలకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వచ్చారు. అంబేద్కర్ సెంటర్ కు కాంగ్రెస్ శ్రేణులు రాక పోవడంతో బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆందోళనకు దిగారు.అనంతరంబీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ లు మాట్లాడారు.చర్చలకు వచ్చే సత్తా లేనప్పుడు అనవసరపు సవాళ్లు చేయడమెందుకని విమ ర్శించారు. రాజకీయాల్లో హుందాతనంతో మెల గాలని, ప్రజలకు సేవ చేయాలని, మంచితనంతో ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఇలా రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్ల ఎవరికీ ఉపయోగం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా విచక్షణతో మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు చింతపట్ల మాలతి సోమేశ్వర రావు, ఏర్పుల శ్రీనివాస్,బానోతు వెంకన్న నాయక్,బండి సంతోష్ కుమార్,మాజీ ఎంపిటిసి లు మోహన్ రావు,రాయపురం రమేష్,నాయకులు యుగేందర్ రావు,గంధం బాలరాజు,కాట్రోజు రాజు,చింతల శ్రీనివాస్, వీరన్న నాయక్, బరిగేల విజయ, శశిరేఖ, దేవేందర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ పూజ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా మామునూర్ క్యాంప్‌లో ఉన్న పోలీసు శిక్షణ కళాశాలలో సోమవారం పోలీసు అమర వీరుల, సంస్మరణ దినోత్సవం ను పురస్కరించుకొని, స్మారక స్థూపం వద్ద, ప్రిన్సిపాల్ పూజ ఘన నివాళులు అర్పించారు,అనంతరం అమరు లైన 214 మంది వారి పేర్లను చదివి,పోలీసు త్యాగాలను గూర్చి శికానర్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, వేంకటేశ్వర రావు, సతీష్, అసిస్టెంట్ కమాండెన్ట్ పాండు నాయక్, భిక్షపతి, ఆర్ఐలు చంద్రశేఖర్, విజయ్, కాశి రామ్, నవీన్, పీఆర్ఓ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి వినతులు బుట్ట దాఖాలు

సమస్య పరిష్కారం కావట్లేదంటున్న వినతిదారులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిధిలో పలు కాలనీలోని పేరుకుపోతున్న సమస్యలు పరిష్కరించాలంటూ ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి వినతిదారులు తమ సమయాన్ని వెచ్చించుకొని వచ్చి బల్దియా కమిషనర్‌కు వినతిపత్రాలు పలుమార్లు అందజేస్తున్నారు. అయినప్పటికీ సమస్య మాత్రం పరిష్కారం కావట్లేదని వినతిదారులు గగ్గోలు పెడుతున్నారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి ఎక్కువ ఫిర్యాదులు రావడం సర్వసా ధారణం. కొంత మంది టౌన్ ప్లానింగ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు నిర్లక్ష్య వైఖరి వీడడం లేదని సదరు టౌన్ ప్లానింగ్ అధికా రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అయినప్పటికీ కూడా ఆయా విభాగం కొంత మంది అధికారుల తీరు మారటం లేదని పలువురు మండి పడుతున్నారు. వరంగల్ మట్టవాడలో పాత రేకులు తీసి కొత్త రేకులు వేసుకుంటే అన్ని అనుమతులు ఉన్నప్ప టికీ కూడా సంబంధించిన టౌన్ ప్లానింగ్ అధికారి తమ సొంత నిర్ణయం ప్రకారం ఏకంగా నోటీసులు పంపించినాడని బల్దియా కమిషనర్ తో తమ ఆవేదనలు చెప్పుకోగా బిల్డింగ్ ఇన్స్పెక్టర్ పై కమిషనర్ పిలిపించి మందలించినట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే ఎక్కడైతే నూతన నిర్మాణాలు చేపడుతున్న దగ్గరకి కొంత మంది బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు తమ చైన్ మెన్లను పంపించి అనుమతి పత్రాలు ఉన్నప్పటికీ ఏదో ఒక సాకు చూపి వసూ లు దందా చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇట్లాంటి విష యాలు ఉన్నత అధికారులకు తెలిసి జరుగు తుందో తెలియక జరుగుతుందో అనే అనుమానాలు పలువురిలో రేకెత్తుతున్నాయి. ఇట్లాంటి విషయాలపై కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని కట్టడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అనుకుంటున్నారు.

ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

వరంగల్, నల్గొండ, ఖమ్మం నియోజకవర్గం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అన్నాదేవి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం ఓటర్ల నమోదు, ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. వరంగల్ నల్గొండ ఖమ్మం నియోజకవర్గం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆలుగు బెల్లి నర్సిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా వారిని గెలిపించాలని కోరారు. నవంబర్ 6వరకు కొత్తగా ఓటర్ల నమోదు ప్రక్రియ ఉంటుందని 23న జాబితాను ప్రకటించడం జరుగుతుందని, ఓటరు జాబితాపై అభ్యంతరాల ప్రక్రియ డిసెంబర్ 9 వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎండి రావుఫ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కత్తి కుమారస్వామి, ఎడవెల్లి రాజిరెడ్డి, సభ్యులు సంతోష్, కుమార్, బుచ్చన్న, శోభ, జ్యోతి, కొమురయ్య, పద్మజ పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ వేడుకల్లో మొక్కలు నాటిన ఎస్సై

నవతెలంగాణ-నెక్కొండ

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. మహేందర్ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని స్మరించుకొని ఘన నివాళులర్పించారు. కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణకు సామాజిక సేవగా కొన్ని సంవత్సరంల నుండి తనవంతుగా స్వయం కృషి పట్టుదలతో వేల మొక్కలు నాటడం, సంరక్షణ చేసి చెట్లను పెంచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మోహన్ నాయక్, హెూంగార్డ్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నూతన కార్యవర్గం

నవతెలంగాణ-నర్సంపేట

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నికైయింది. పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు పీ.వేణు అధ్యక్షతవహించగా 13 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు పీ.వేణు, ఉపాధ్యక్షులు ఇట్టబోయిన రవి, ప్రధాన కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, సహాయ కార్యదర్శి జక్కం కొండలరావు, కోశాధికారి ఎస్.కుమారస్వామి ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులుగా గుర్రం అజయ్, చారి, హరీష్, ఎల్.తారాచంద్, స్వప్న ఎన్నికైనట్లు ప్రకటించారు.

బాదం ప్రవీణ్‌ను కలిసిన మోతె రమేష్

నవతెలంగాణ-ములుగు

ఇటీవల జరిగిన ములుగు జిల్లా రైస్ మిలర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన బాధం ప్రవీణ్‌ను నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులు మోతె రమేష్, కాలే వెంకటేష్, గద్దల రాజేందర్ కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మదు స్వభావం గల ఉత్తమమైన వ్యక్తి బాదం ప్రవీణ్ అని, ప్రవీణ్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ

యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ, ఓటర్ జాబితా రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో విసి ద్వారా సమీక్షించిన సీఈఓ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ ప్రక్రియ యుద్ధ ప్రాథమిక పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఓటరు రూపకల్పనపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని అన్నారు. ఓటర్ జాబితా నమోదుకు 2025 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు పర్యవేక్షణకు నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్స్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు చేపట్టుటకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ అధికారులను సమన్వయం చేసుకుంటూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో రద్దీ ఉండే ప్రాంతాలు, బస్ స్టేషన్, మార్కెట్ మొదలగు ప్రాంతాలలో ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అవసరమైన పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ దరఖాస్తులు సకాలంలో విచారణ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 1-1-2025 నాటికి 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటరు నమోదుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు కార్యచరణ ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. ఓటరు నమోదుకు అన్ని కళాశాలాల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్స్ క్యాంపస్ అంబాసిడర్లు నియమించి పోస్టర్లు కరపత్రాలు ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ర్యాలీలు, 2కె రన్ హ్యూమన్ చైన్ తదితర కార్యక్రమాలను నిర్వహించి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ధర్మ యుద్ధ మహాసభ

ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వరంగల్ జిల్లా లో ఈనెల 26న జరిగే మాదిగల ధర్మ యుద్ధం మహాసభ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి పిలుపునిచ్చారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంబాల చంద్రమౌళి హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పారన్నారు. రెండు నెలలు గడుస్తున్న చేయకపోగా కమిటీలు, కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తూ మాదిగలను నమ్మించి మోసం చేస్తున్నారని అన్నారు. గ్రూప్-1, గ్రూప్-2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి వర్గీకరణ లేకుండానే పూర్తిచేసే పనిలో ఉన్నారని ఆరోపించారు. మహాజన నేత మంద కృష్ణ మాదిగ తెలంగాణలో ఉన్న ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా ఈ నెల 26న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్, ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్‌చార్జి గాజుల బిక్షపతి, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్, యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి మడిపెల్లి సుమన్, అంబాల అనిల్, మండల సీనియర్ నాయకులు నేర్పటీ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

నవతెలంగాణ-మహదేవపూర్

మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరు మహాముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన బచ్చల సమ్మయ్య కు ఐదు రోజుల జైలు శిక్ష , రూ.1000 జరిమానా విధించగా, పోలంపల్లి గ్రామానికి చెందిన ఎండీ అలీమ్ మద్యం సేవించి వాహనం నడిపినందుకు 2 రోజుల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారు. వారిని పరకాల సబ్ జైలుకు తరలించినట్టు ఎస్సై పి మహేందర్ కుమార్ తెలిపారు.

ఎన్ఎస్‌యూఐ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

ఇటీవల బెగుళూరు ఎల్అండ్‌టి రోడ్డు వద్ద ఇసుక లారీ రోడ్డు ప్రమాదంలో ఒకరు చనిపోగా ఇదే ప్రమాదంలో మహదేవపూర్ మండలం బెగుళూర్ మల్లికార్జున స్వామి దేవస్థాన చైర్మన్ ముల్కాళ లక్ష్మీనారాయణ యాదవ్ గాయాలపాలయ్యాడు. కాగా లక్ష్మీనారాయణను సోమవారం హన్మకొండలోని ఏకశిలా హాస్పిటల్‌లో ఎన్ఎస్‌యుఐ మహదేవపూర్ మండల అధ్యక్షుడు రంజిత్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.



బాధిత కుటుంబానికి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటరాజబాపు పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలో మాజీ ఎంపీటీసీ అంగజాల రమేష్ క్రితం అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. సోమవారం ఆయన దశ దిన కర్మ కార్యక్రమంలో మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు పాల్గొని రమేష్‌కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట మాజీ ఎంపీటీసీ-2 ఆకుతోట సుధాకర్ నాయకులు. కార్యకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్ ధర్నాను ఎవరూ పట్టించుకోలేదు

నవతెలంగాణ-టేకుమట్ల

బంగారు తెలంగాణలో అన్ని వనరులను,ప్రజా సంపదను సర్వనాశనం చేసి అప్పులకుప్పగా చేసిన బీఆర్ఎస్ నాయకులు, రైతులకు రైతు భరోసా రావడం లేదని రైతులు లేకుండానే రోడ్డుపై ధర్నా చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతు భరోసా డబ్బులు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న క్రమంలో ఆలస్యం అవుతుందన్నారు. కానీ, బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో దొంగ హామీలు ఇచ్చి ఎన్ని అమలు చేసిందో ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. బీఆర్ఎస్‌పై నమ్మకం లేకనే గత ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ప్రజా ప్రభుత్వానికి బ్రహ్మాండమైన మెజారిటీ ఇచ్చే కొట్టం కట్టారన్నారు. ప్రజా ప్రభుత్వం 10 నెలల్లోనే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమయపిస్తున్న తరుణంలో ఇలా రోడ్లెక్కడం చేస్తున్నారని అన్నారు. తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఆయనవెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వైయినాల రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు దాసరపు సదానందం, బండి రవీందర్, ఉపాధ్యక్షులు మాధం కొమురయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్.మండల నాయకులు తోట గట్టయ్య,సంగీ రవి,కోయ్యాల చిరంజీవి, మండల యూత్ అధ్యక్షుడు నూనేటి రమేష్ టౌన్ యూత్ అధ్యక్షుడు కోల్గురి అనిల్.పేసరు విగ్నేష్, అనిల్ తదితరులు ఉన్నారు.

నూతన ఉపాధ్యాయులకు డీటీఎఫ్ సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

మండలానికి నూతనంగా కేటాయించిన ఉపాధ్యా యులను సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో డీటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. విధి నిర్వహణపై వివరాలను అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి దడి గల శంకరయ్య పాల్గొని మాట్లాడుతూ కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేస్తే సమాజం మన్ననలు పొందవచ్చునని పేర్కొన్నారు. డీటీఎఫ్ జిల్లా శాఖ ప్రధాకార్యదర్శి అయిత తిరుపతి రెడ్డి మాట్లాడుతూ వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యత అనే నినాదంతో డిటిఎఫ్ పనిచేస్తుందని అన్నారు. ఉపాధ్యాయులకు ఎలాంటి వృత్తిపరమైన సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారం చేస్తామని తెలిపారు. జోనల్ బాధ్యులు బి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ డిటిఎఫ్ యొక్క ఉద్యమచరిత్ర, నేపథ్య కార్యక్రమాలు వివరించారు. డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు మడక మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి ప్రకాష్ బాబు మాట్లాడుతూ కొత్త ఉపాధ్యాయులు ఉత్సాహంతో పనిచేయాలని చెప్పారు. మండల శాఖ కార్యదర్శి కె సారం గపాణి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, నూతన ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

24వ తేదీన ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని ప్రొఫెసర్ జయశంకర ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి సోమవారం ప్రకటనలో తెలి పారు. 24న గురువారం కంటి ఆప రేషన్ కొరకు కరీంనగర్ కంటి ఆస్పత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తారని చెప్పారను. అవసరమున్న వారికి కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వ డం జరుగుతుందని తెలిపారు. అలాగే బస్సు సౌకర్యం ఉంటుందని, ఎ వరైనా కంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఉంటే 9391075767లో సంప్రదిం చాలని సూచించారు.



1/70 జోలికొస్తే ఉపేక్షించేది లేదు
తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్

నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీలో 1/70 జోలికి వస్తే ఉపేక్షించేది లేదని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్వేతకు పలు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. ఈసందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్ ఏజెన్సీ గ్రామం, మండలంలో 1/70 చట్టాలకు విరుద్ధంగా వలస గిరిజనేతర ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆదివాసీ చట్టాలను హేళన చేస్తూ కించపరుస్తూ రాజ్యాంగం చట్టాలను చేతిలోకి తీసుకొని రద్దు చేశామని మాట్లాడిన గిరిజనేతర వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఆదివాసి చట్టాలకు వ్యతిరేకంగా మాట్లాడిన వలస గిరిజనేతరులను ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతానికి తరలించాలని వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని, ఆదివాసి చట్టాల జోలికి వస్తే సహించేది లేదని ఎంతటి వారినైనా మా చట్టాల జోలికొస్తే తరిమికొడతామని, ఆదివాసి ప్రజలు ఏజెన్సీ చట్టాల పైన జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వరరావు మాట్లాడుతూ గూడూరు ఏజెన్సీ మండలంలోని మైదాన ప్రాంతంలో నుండి అత్యధికంగా అక్రమంగా భూములను ఎలాంటి 1/70 చట్టానికి విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్మించిన నిర్మాణాలను వెంటనే తొలగించాలన్నారు. లేనిపక్షంలో దశల వారి తుడుం దెబ్బ ఆదివాసీల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిరసనలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ కన్వీనర్ కొట్టెం ముఖర్జీ, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బోలి సారయ్య దొర పటేల్, సంఘాల నాయకులు తాటి సునీల్, లింగాల కిరణ్, కొట్టం వజ్ర, మంగయ్య, సమ్మయ్య, మల్లేష్, సురేందర్, స్వామి, శ్రీను, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణపురం అంజయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఆటో యూనియన్ కార్మికులతో చర్చించి కార్మికుల సమస్యలు ఏమైనా ఉంటే ఐఎన్ టీయూసీ ద్వారా ప్రభుత్వానికి పంపించి పరిష్కారా నికి కృషి చేస్తానని మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపు రపు అంజయ్య అన్నారు. సోమవారం ఆటో కార్మికుల సమావేశంలో మాట్లా డారు. ఈకార్యక్రమంలో ఐఎన్టీయూసీ టౌన్ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్, 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆకుల సంతోష్ నల్లమాష రవీందర్, ఆకుల రాజు, ఆటో యూనియన్ అధ్యక్షులు గూగులోతు మహేష్, యాసాల శ్రీశైలం, కోడి భాస్కర్, గుగులోతు నరేష్, శ్రీపాతి భిక్షం నర్ర శ్రీనివాస్, దింపు శివ, సురేష్, ముత్తయ్య, యాకన్న, ప్రకాష్, దేవేందర్ దేవయ్య, అశోక్, ఉపేందర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు..

నవతెలంగాణ-మరిపెడ



ఈనెల 20వ తేదీన వరంగ ల్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి తైక్వాండో అండర్-17 పోటీల్లో మహబూబాబాద్ జిల్లా లోని ఎల్లం పేట గ్రామానికి చెందిన జి.శ్రీనిత ఎల్లంపేట జడ్పీహెచ్ఎస్ నందు 9వ తరగతి చదువుతున్న విద్యార్థి తైక్వాండో ఎస్‌జీఎఫ్ అండర్-17 పోటీల్లో పాల్గొని, బంగారు పతకం సాధించి ఈనెల 23, 24, 25 తేదీల్లో గద్వాల జిల్లాలోని ఇండోర్ స్టేడియం నందు జరగబోవు ఎస్‌జీఎఫ్ యూ/17 రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొంటున్నందుకు ఎంపికైన విద్యార్థి శ్రీనితకు ఎల్లంపేటపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, క్రీడాకారులు శ్రీనితను అభినందించారు. ఈసందర్భంగా తైక్వాండోలో శ్రీనిత రాణించడానికి శిక్షణను ఇచ్చిన తైక్వాండో కోచ్ కల్లేపల్లి రమేష్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే విద్య హెర్బ్స్ ఆకాంక్ష
సభావేదిక ఏర్పాటు..కంపూటర్లు, సౌండ్ సిస్టమ్ అందజేత



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడలోని విద్య హెర్బ్స్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడకు రూ.3 లక్షల వ్యయంతో పాఠశాల సభావేదికను నిర్మించి ఇచ్చారు. మరిపెడ హైస్కూల్‌లో ఏర్పా టుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన రూ.లక్ష విలువ గల కంపూటర్స్, సౌండ్ సిస్టమ్ సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు అనంతరావుకి సంస్థ జనరల్ మేనేజర్ రాజేష్, డిప్యూటీ మేనేజర్ శివ కేమిశెట్టి, అకౌంటెంట్ వసంత్, కంపెనీ ప్రతినిధి శ్రావణ్‌లు అందించారు. సోమవారం జరిగిన ఈకార్యక్రమంలో విద్య హెర్బ్స్ జనరల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ విద్య హెర్బ్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ శ్యామ్ ప్రసాద్ ధాతృత్వంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలన్న వారి ఆకాంక్ష మేరకు సభావేదికను నిర్మించి ఇచ్చామన్నారు, బాలికల అవసరాలకు తగినట్లుగా ఆధునిక మరుగుదొడ్లను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని, విద్య హెర్బ్స్ వారు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం సంతోషదాయకమని, పాఠశాలకు కావలసిన అన్ని వసతులు కల్పిస్తున్నందుకుగాను వారికి హృదయపూర్వక ధన్యవాదాలుతెలిపారు. ఈకార్యక్రమంలో స్టాఫ్ సెక్రెటరీ రాంమోహన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

మాల మహానాడు కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 25న జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో జరిగే మాలల మహా పాదయాత్ర కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నిర్వహించినట్లు మాల మహానాడు జాతీయ కార్యదర్శి యశోదభాస్కర్, మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తలపెట్టిన ఈ పాదయాత్ర ఈనెల 20వ తేదీ నుండి డిసెంబర్ 1 తేదీ వరకు జరుగుతుందని, దీనికి మాలలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో జిల్లా అధికారప్రతినిధి చిట్టిమళ్ల మహేష్, జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి చెదల యాకాంతం, మండల ప్రధాన కార్యదర్శి మద్దెల రమేష్, మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు, మండల మీడియా ఇన్‌ఛార్జ్ మండలి శ్రీకాంత్, పత్తి దర్గయ్య, అద్దంకి యువసేన అధ్యక్షులు బాణాల సంజీవ, ఆరె ఐలయ్య, బొడ్డు రమేష్, గార అనిల్, అశోదప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

మాలల మహాపాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఇనుగుర్తి టౌన్ మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళవారం ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ, దళితుల ఐక్యత కోసం మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టే మాలల మహా పాదయాత్ర కరపత్రాన్ని మాల మహానాడు నాయకులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జాజ ప్రధాన కార్యదర్శి యశోదభాస్కర్, జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్, జిల్లా నాయకుడు సంద అనిల్, టౌన్ అధ్యక్షుడు నాగెల్లి సుధీర్ బాబు, బేతమల్ల మనోజ్, పప్పుల అంజి, సీనియర్ నాయకులు దార్ల రామ్మూర్తి, బేతమల్ల చంద్రయ్య, యనమల్ల దర్గయ్య తప్పుల వెంకన్న, యాకసాయిలు, సాంబయ్య, సాంబరాజు, నాయకులు పాల్గొన్నారు.

1/70 చట్టాన్ని తుంగలో తొక్కిన వారి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

రాజ్యాంగబద్ధంగా గిరిజన భూములను కాపాడాలని పోరాటం చేస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నేత బాణోత్ చందులాల్ నాయక్‌ను బెదరిస్తున్న మాఫియా పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పెద్దగూడూరు మండల కేంద్రంలో విచ్చలవిడిగా, ప్రభుత్వ అసైన్డ్, చెరువు శిఖం భూములను, 1/70 చట్టానికి విరుద్ధంగా రియల్ ఎస్టేట్ దందాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు చందూలాల్‌నాయక్ డిమాండ్‌లుచేశారు సోమవారం మహబూబాబాద్ ఆర్డీవో అలివేలుకి వినతి పత్రం అందజేశారు. అనంతరం సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బాణోత్ చందూలాల్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తక్షణమే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేనిఎడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు రాందాస్ నాయక్, ఎల్ఎస్‌వో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్, మంగిలాల్ నాయక్, వీరన్ననాయక్, బాలునాయక్‌లు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా ఓటరు జాబితా సవరణ.. స్వీప్ నిర్వహణ..



యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు..
దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి
వీడియో సమావేశంలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్‌లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులతో కలిసి ఈవీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 దరఖాస్తులు వస్తే అన్ని పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్‌లకు ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలన్నారు. యువ ఓటర్ల నమోదుతో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఓటర్ జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదలకుండా ఓటు హక్కు కల్పించాలన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజన్ అధికారులు ఎల్.అలివేలు, నరసింహ రావు, డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదా, డీఈవో రాజేశ్వర్‌రావు, డీవైఎస్‌వో అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏవో పవన్ కుమార్, తహసిల్దార్ పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్స్‌పై అవగాహన
నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు



సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో తన సిబ్బందితో కలిసి సోమ వారం గ్రామ ప్రజలకు సోమవారం అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు లోన్ ఇస్తామని మీరు మీ ఐడి కార్డులను లేదా బ్యాంకు ఖాతాను చెప్పమని గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ చెప్పమంటే చెప్పవద్దన్నారు. ఏదో నెంబర్ నుంచి ఫోన్ చేసి మీకు డబ్బులు వస్తాయని లేదా మీ ఐడి కార్డు నెంబర్ చెప్పమని లేదా బ్యాంక్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్ చెప్పండి, మీకు డబ్బులు వేస్తాం అడిగితే మీరు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. నేరగాళ్లు ఫోన్ చేసి మీఅకౌంట్‌లో డబ్బులు వచ్చాయి కొంత అమౌంట్ ఈ నెంబర్ పంపించమని అడిగినట్లయితే పూర్తి వివరాలు చెప్పి మోసపోవద్దని సూచించారు.

నియమాలు అతిక్రమిస్తే చర్యలు..


నియమనిబంధనలను ఎంతటి వారైనా అతిక్రమిస్తే చట్టమైన చర్యలు ఉంటాయని, నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఎస్సై రమేష్‌బాబు తెలిఆపరు.

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రమేష్ బాబు తెలిపారు. విద్యార్థులు చదువుకునే వయసులో చదువుకోకుండా ఆటను కలిగించి చిన్నతనంలో పనులు చేయించుకుంటే చేయించుకునే వారిపై చట్టమైన చర్యలు ఉంటాయన్నారు. అంతేకాకుండా వారి వారి హక్కులకు ఎవరైనా భంగం కలిగించినట్లయితే సంబంధిత శాఖ అధికారికి తెలిపి పోలీసులకు సమాచారం అందించినట్లయితే మా వంతు సహకారం అందిస్తామన్నారు. మహిళలపై అత్యాచారాలు మానభంగాలకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. ఇప్పుడు నూతన చట్టాలు చట్టాలు వచ్చాయన్నారు.

గుడుంబా తయారుచేసినా, అమ్మినా చర్యలు

మండలంలోని వివిధ గ్రామాలలో, తండాలలో గుడుంబాను తయారుచేసిన అమ్మిన వారిపై శాఖా పరమైన చర్యలంటాయన్నారు. దీనికి గ్రామంలో ఎవరైనా





సహకాంరం అందించినా అక్రమ బెల్లం చేసినా, నిల్వ ఉంచిన గుడుంబా తయారీకి ఎవరైనా సహకరించినట్లయితే వారిపై కూడా చట్టమైన చర్యలు ఉంటాయన్నారు.

గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు

గంజాయి సాగుకు ఎవరైనా పాల్పడితే వారి పైచట్టమైన చర్యలు తీసుకొని వారిపై పీడీ యాక్ట్ కేసు కూడా నమోదు చేస్తామన్నారు. అవసరమైతే వారికి జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు.

రోడ్డు నియమాలు పాటించాలి

(వాహన దారులు రోడ్డు నియాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, వాహన దారులు ఏదైనా వాహనం నడిపే సమయాల్లో అతనికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి, బైక్ నెంబరు ఉండాలి, ఇంస్రెన్స్ కూడా ఉండాలి వాహనంలో అక్రమ బెల్లం గంజాయి లాంటివి రవాణ చేసినట్లు, వాహనం దొరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి
ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-తొర్రూరు

పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తొర్రూరు పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద సోమవారం ఎబీవీపీ ధర్నా చేపట్టింది. ఈసందర్భంగా ఎబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ గత మూడేళ్లుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని, పేద , మధ్యతరగతి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు కేవలం స్కాలర్ షిప్ మీదనే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని, అలాంటి వారికి ఉన్నత విద్యను దూరం చేసేలా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తంచేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకపోవడం మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయని వాటిపై ఆధారపడ్డ వేలాదిమంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మహేష్, రవి, గణేష్, మనోజ్, కార్తీక్, సాయి, శ్రీకాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ధర్మాగహ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్య క్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్నటువంటి ఐదు డీఏలను వెంటనే విడుదల చేయా లని, పీఆర్‌సీని ప్రకటించాలని, పెండింగ్ బిల్లులన్ని వెంటనే క్లియర్ చేయాలని, 317 జీవో బాధితులను వారి యొక్క సొంత జిల్లాలకు వెళ్ళే విధంగా చూడాలని, వివిధ రకాల గురుకులాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమయపాలనలో మార్పు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలన్నిటిని పరిష్కరించాలని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయినులకు టైం స్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ, బ్రహ్మానందారెడ్డి, ఉపాధ్యాయినిఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధులకు సకాలంలో బీపీ షుగర్ మందులను అందజేయాలి
సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



బీపీ షుగర్ మందులను వృద్ధులకు సకాలంలో అందజేయాలని వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ అధికారి వడ్డెబోయిన శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మార్నేనికాలనీ పాత కలెక్టరేట్, అమ్ ఇందిరానగర్ సెంటర్‌ను పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమయానికి బీపీ, షుగర్ మందులను అందజేయాలన్నారు. వారు ఇంటి నుండి రాలేని పెద్ద వయస్సు ఉన్నవారికి ఇంటివద్ద అందజేయాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరిని పరీక్షించి బీపీ షుగర్ మందులను అందజేయాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది సహకారంతో డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మందులను పరిశీలించి అన్ని ఉన్నాయా అని తెలుసుకొని లేకుంటే డ్రగ్ స్టోర్ నుండి తెప్పించుకోవాలన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఈసీజన్‌లో వచ్చే వ్యాధులను అరికట్టాలన్నారు. ఈకార్యక్రమంలో ఆశాలు మంగమ్మ, మాధవి, మమత, విజయ, కళావతి, విజయ, మహేశ్వరి ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మండలం జమాన్లపెల్లి గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న గూడూరు మండలం పోనుగోడు గ్రామానికి చెందిన సంగెం మణికంఠ(17), నీల అరుణ్ (17) అనే ఇద్దరు యువకులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులు ఇద్దరు ఇంటర్ సెకండియర్ చదువుతున్నారు. ఒకరు మహబూబాబాద్‌లో చదువుచుండగా మరొకరు హైదరాబాదులో చదువుతున్నారు గూడూరు మండలం పొనుగోడు నుండి మహబూబాబాద్‌కు ద్విచక్ర వాహనంపై వస్తుండగా జామన్లపల్లి గ్రామ శివారు అటవీ శాఖ పార్క్ వద్ద ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా ఢీ కొట్టింది. ఈప్రమాదంలో కారు రోడ్డు దిగి పల్టీ కొట్టింది. ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జు అయింది. ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



క్రీడా పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం..

నవతెలంగాణ-గార్ల:

మర్రిగూడెంలోని శ్రీవేట వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బంజార యువజన సేవా సంఘం వ్యవస్థాపకులు భూక్య కస్నానాయక్ చేతుల మీదుగా ఆదివారం రాత్రి బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతున్న ఎన్నో దశాబ్దాల పాటు నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలకు క్రీడాకారులు, యువత నుండి మంచి స్పందన వస్తుందని చెప్పారు. క్రీడాకారులను, యువత ను ప్రోత్సాహించేందుకు ఇలాంటి ఉల్లాసభరితమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈకార్యక్రమాల విజయవంతానికి సహకరించిన అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువతకు, భక్తులు, సమీప గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు రాము గౌడ్, బి.నాగేశ్వరరావు, గోర్మాతో భాయ్, జె.లచ్చిరాంనాయక్, సంఘం అధ్యక్షులు బి.రామ్‌సింగ్, సభ్యులు చిరంజీవి, ఎం.శాంతికుమార్, బి.రమేష్, బి.మల్లిబాబు, టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరునాయక్, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని రంగాపురం గ్రామంలో నాయక యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతలైన టీంలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. .మొదటి బహుమతి దాత ముదగిరి సాంబన్న రూ.20 వేలు, రెండవ బహుమతి దాత అజ్మీర సురేష్ రూ.10వేలు అందజేశారు. మొదటి బహుమతి, గెలిచినవారు కేసముద్రం 11 టీం, రెండవ బహుమతి రంగాపురంనాయక్ టీంలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమానికి మిట్ట గడుపుల యాకుబ్, కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్, తరాల వీరేష్, కుమారస్వామి, కామని కుమారస్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మాలు, భూక్య తరుణ్, ధరావత్ వీరన్న, గొల్లపల్లి నరేష్, ధరావత్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ అబ్బాస్ కుటుంబానికి చేయూత
రూ.23 వేల ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-చిన్నగూడూరు

గత కొద్ది రోజుల క్రితం మరణించిన ఆర్ఎంపీ అబ్బాస్ కుటుంబానికి కిసాన్ పరివార్ మండల కన్వీనర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం కిసాన్ పరివార అధినేత భూపాల్‌నాయక్, సీఈవో డాక్టర్ వివేక్ ఆదేశాల మేరకు రూ.10వేలు వారి కుటుంబానికి అందజేశారు. పదవ తరగతి మిత్రులు ఆధ్వర్యంలో రూ.13000 నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సభ్యులు గణేష్, వెంకటరమణ, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, కాజీ పాషా, నరేందర్, గౌరీషా, ఎస్.శ్రీనివాస్, కారు పోతుల యాకూబ్‌గౌడ్, నారాయణ, అంబరీష, మిత్రులు అబ్బాస్ పదవరోజు కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

మృతురాలి కుటుంబానికి చేయూత
అర క్వింటా బియ్యం అందజేత..



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన కొమ్ము ధనమ్మ దశ దిన కర్మ సందర్భంగా సోమవారం కమహసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అర క్వింతా బియ్యం కుటుంబానికి అందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమానికి సహకరించిన సభ్యులు సీత కృష్ణ, సీత సంతోష్, పోలేపాక గణేష్, సీత మధు, పోలేపాక ప్రవీణ్ కుమార్,ఎర్ర గణేష్, యూఎస్‌ఏ సీత రాజు, పోలేపాక గణేష్, (పొట్టి)ఎర్రచందు పోలేపాక సందీప్, పోలేపాక నితిన్, కుషనపల్లి నాగరాజు, ఎర్ర గణేష్, కొమ్ము నవీన్, పోలేపాక గణేష్ (చింటూ) కొమ్ము గణేష్, కొషనపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు అండగా ఉంటా
ఎమ్మెల్యే మురళీ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్యే మురళీ నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న గూడూరు మండలం పోనుగోడు గ్రామానికి చెందిన సంగెం మణికంఠ, నీల అరుణ్ అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

'అటకెక్కిన సాయం ఆదుకున్న స్నేహం' లఘుచిత్రం చిత్రీకరణ

నవతెలంగాణ-జనగామ



కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా పరిసరాల్లో "అటకెక్కిన సాయం ఆదుకున్న స్నేహం' అనే లఘుచిత్రం సోమవారం చిత్రీ కరించారు. ప్రస్తుతం సమాజం మానవత దృక్పథంతో సహకారం అందిన వ్యక్తి ఆపదవస్తే సహకారం పొందినవారు సహకరించకపోవడం ఆ సమయంలో స్నేహితుడు ఆదుకున్న సందర్భాన్ని ఇతివృత్తంగా తీసుకుని లఘుచిత్రం నిర్మించారు. కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి చివరలో అర్థవంతమైన సందేశాన్ని అందించారు. ఈ లఘుచిత్రంలో జి.కష్ణ,అయిలా సోమనర్సింహచారి, కొట్టె శ్రీలత, పొట్టబత్తిని శైలజ, రాగి ఈశ్వరమ్మ, బేబి శివాణి, గొలుసుల ఎల్లయ్య, అంబాల శ్రీనివాస్‌గౌడ్, పొట్టబత్తిని భాస్కర్, పొగుల శ్రీనివాస్ నటించారు.నిర్మాత జి.కష్ణ, అసిస్టెంట్ కెమెరామెన్ శివరాత్రి రాజేష్ కథ, డిఒపి, దర్శకత్వం శ్రీకాంత్ నాయక్ సమకూర్చారు.ఈ సందర్భంగా కార్యక్రమ కార్యనిర్వాహకులు జి.కృష్ణ మాట్లాడుతూ ఈ లఘుచిత్రం నిర్మాణంలో జనగామప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ డాక్టర్ బక్క ప్రవీణ్‌కుమార్, ఎల్లంల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అతిత్వరలో లఘుచిత్రం యూట్యూబ్ ఛానెల్ విడుదల చేస్తామని ప్రతి ఒక్కరు వీక్షించి లైక్, షేర్, సబ్స్క్రైబ్, కామెంట్ చేయాలని జి.కృష్ణ కోరారు.

పట్టణంలో పారిశుధ్య సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని మున్సిపల్ పరిధి 9, 10 వార్డులలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజయేందర్ లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని లక్ష్మీబాయికుంట, గిర్నిగడ్డఏరియా సీపీఐ(ఎం) మహాసభ కొలిపాక వెంకట్ లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగుప్రకాష్ జిల్లా కౌంట్ సభ్యులు చుంచు విజేందర్ పాల్గొని మాట్లాడారు. జనగామ పట్టణంలో స్లమ్ ఏరియాగా ఉన్నటువంటి లక్ష్మీబాయి కుంట గిర్నిగడ్డను అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదన్నారు. డ్రైనేజీలో చెత్తంతా పేరుకుపోయి నీళ్లన్నీ దుర్గంధం వస్తున్నది దీని ద్వారా ఇళ్లల్లో కూర్చోవాలంటే చెడు గాలితో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దోమలు బెడదఅధికమైందన్నారు. దోమల ద్వారా అనేక వ్యాధులు వస్తున్న ప్రజలు అనేక సందర్భాలలో ప్రజాప్రతిలకు చెప్పిన పట్టించుకోవడం లేదు అని అన్నారు. ఇప్పటికైనా డ్రైనేజీని శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల మందు కొట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. లేకపోతే ఆ ఏరియా ప్రజలను ఐక్యం చేసి రాబోయే రోజులలో పెద్ద ఎత్తున మున్సిపల్ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎండి.గౌసియ, ఎండి . నాజియా, మల్లమ్మ, యాదమ్మ లక్ష్మి, విజయ శ్యామల, రాణి, ఎండి.షమీం, సోఫియా తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జరిగిన మహాసభలో నూతన కార్యదర్శులను ఎన్నుకున్నారు. 9వ వార్డు సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా ఎండి గౌసియా, కొలిపాక వెంకటలక్ష్మి, 10వవార్డు సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా ఎండి.నాజియా, ఎండి షమీంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని దేవన్నపేటకు చెందినవెన్నపురవీందర్‌రెడ్డి నియమితుల య్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ సోమవారం రవీందర్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. రవీందర్ రెడ్డి మలిదశ తెలంగాణ ఉద్యమంలో 2001నుండి క్రియాశీలకంగా పని చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కొరకు తన వంతు సహకారాలు అందిస్తానని,తన నియమకాని సహకరించిన జిల్లా అధ్యక్షులు భాషబోయిన రవీందర్ యాదవ్, వర్ధన్నపే ట నియోజకవర్గ అధ్యక్షులు చిలువేరు రమేష్, ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పలు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

నేడు మండలంలోని హౌజుబుజుర్గు ,మలకపెట గ్రామాల్లో గేదెలకు, ఎడ్ల కు గాలి కుంటు వ్యాధి సోకకుండా వ్యాధి నిరోధక టీకాలు టీకాలు వేయడానికి పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి ధర్మ నాయక్ తెలిపారు. మండలంలో ఆయా గ్రామాలకు వైద్య శిబిరాలు నిర్వహించేందుకు రెండు బందాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గాలికుంటు వ్యాధి పశువులకు సోకితే రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంటుంది . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేస్తుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి పశువుకు టీకా వేయించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా టీకాలు వేయించుకునే రైతులు తమ పశువుల తో పాటు పశువుల యజమానులు తమ ఆధార్ కార్డు తీసుకురావాలని ఆయన తెలిపారు. మండలంలో పశు వైద్య శిబిరాలు అక్టోబర్ 10 నుండి నవంబర్ 8 వరకు మండలంలోని 16 గ్రామాలకు దశలవారీగా నిర్వహిస్తామని పశు వైద్యాధికారి తెలిపారు.

అంచెలంచలుగా ఎదిగిన సారయ్య

నవతెలంగాణ పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన మాచర్ల సారయ్య సీపీఎం పార్టీలో అంచలంచలుగా ఎదిగారు. 1985లో పార్టీలో చేరిక, 1988 నుండి గూడూరు గ్రామ కార్యదర్శిగా 29 ఏళ్ళు పనిచేశారు. 1995లో పాలకుర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ , 2006లో ఉపసర్పంచ్‌గా పనిచేశారు. 2021లో పాలకుర్తి మండల కార్యదర్శిగా, 2024 అక్టోబరు 20 న తిరిగి రెండవసారి పాలకుర్తి మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

అజిత్ సీడ్స్ పత్తి పంట క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం ఖిలాషాపూర్‌లో రైతు బక్క ఎల్లయ్య సాగుచేసిన అజిత్ సీడ్స్ పత్తి వెరైటీ ఏసీహెచ్-900అనే నూతన పత్తిరకంపై అజిత్ సీడ్స్‌కంపెనీ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం రైతులఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ డిస్ట్రిక్ట్ మేనేజర్ మేనేజర్ జి.రవీందర్ మాట్లాడుతూ అజిత్ సీడ్స్ వారి పత్తి రకం ఏసీహెచ్-900ఏపుగా పెరిగి అన్ని రకాల వాతావరణ పరిస్థితులను, చీడపీడలను సమర్ధవంతంగా తట్టుకొని,ఒక్కో మొక్కకి 60 నుంచి 90కాయలు ఉన్నాయని, రైతులు ఇలాంటి అధిక దిగుబడినిచ్చే పత్తి వెరైటీలు ఎన్నుకోవాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో మూగ జీవాలకు వైద్య సేవలు

- పాడి రైతుల మన్ననలు పొందుతున్న వైద్య సేవలు

నవతెలంగాణ-సుబేదారి



రోడ్డుప్రమాదంలో గాయపడిన వారిని అత్యవసర పరిస్థితుల్లో తరలించడానికి 108 వాహన సేవలలాగే ప్రమాదాలు గాయపడిన, అనారోగ్యంతో ఉన్న మూగజీవాల వైద్య సేవల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలు అందిస్తున్నాయి. గ్రామాల్లో పాడి రైతుల మన్న నలు పొందుతూ విరామ మెరుగని సేవలు అందిస్తున్నాయి. ఒక ఉచిత ఫోన్‌కాల్‌తో అనారోగ్యంతో బాధపడు తున్న మూగజీవాల చెంతకు పశు వైద్య సిబ్బంది చేరి వైద్య పరీక్షలు నిర్వహించి, అక్కడిక క్కడే చికిత్సను అందిస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1962 పశు వైద్య సం చార వాహనం ఒక్క ఫోన్ కాల్ తో క్షేత్రస్థాయికి చేరుకొని మూగజీవాలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈనెల21న వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం, నందిగామ కు చెందిన సంజీవ అనే రైతు తన గేదె మాయి వేయకపోవడంతో 1962 సిబ్బందికి ఫోన్‌చేయగా చేయగా పశువైద్యులు రమేశ్, పారావెట్ రాజు, హెల్పర్ శ్రీనివాస్ కెప్టెన్ కిరణ్‌లు సంఘటన స్థలానికి చేరుకుని చికిత్స అందించారు.

శ్రీను కుటుంబానికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

- ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ఇటీవలే పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఒంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని కొండాపురం శివారు మేకల తండా క చెందిన లాకావత్ శ్రీను కుటుంబానికి ఎస్ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం శ్రీను కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులో శ్రీను పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ శ్రీను కుటుంబానికి అండగా నిలవాలని, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరడంతో శ్రీను కుటుంబానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతనందించామని తెలిపారు. రాజకీయాలకతీతంగా, కుల మతాలతో సంబంధం లేకుండా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. పేద విద్యార్థిని విద్యార్థులకు విద్య వైద్యం కోసం ప్రత్యేక దృష్టి పెడుతున్నామని అన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు ఆర్థికంగా ఆదుకునేందుకు తండాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. తండాలకు గ్రామాలకు కావలసిన అవసరాలు సౌకర్యాలను గుర్తించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలతో పాటు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

క్షణికావేశాలతో విలువైన ప్రాణాలను బలిచేసుకుని తల్లిదండ్రులకు కడుపు ఉండే విధంగా నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు. లకావతు శ్రీను మృతికి కారణమైన నిందితులు ఎంతటి వారినైనా శిక్షించాలని డిమాండ్ చేశారు. లాకావత్ శ్రీను కు జరిగిన అన్యాయం మరే కుటుంబానికి జరగకూడదని, సమస్యను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. పేద కుటుంబాల అందరికీ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మాజీ సర్పంచ్ లాకావత్ కాళు రామ్‌నాయక్, లాకావత్ సురేష్ నాయక్, మొగుళ్ళ కుమార్, లాకావత్ సోమన్న, మృతుడి కుటుంబసభ్యులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కెపాసిటర్లతోనే విద్యుత్ ఆదా

- విద్యుత్ అధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- పొలం బాటతోనే విద్యుత్ సమస్యల పరిష్కారం
- స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ రాంబాబు

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యుత్ వాడకాన్ని వృథా చేయకుండా ఆదా చేయడం కోసం రైతులందరూ విద్యుత్ పంపు సెట్లకు కెపాసిటర్లను అమర్చు కోవాలని విద్యుత్‌శాఖ స్టేషన్ ఘన్పూర్ డివిజన్ డిఈ రాంబాబు రైతులకు సూచించారు. తెలంగాణ ఉత్తర విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని శాతాపురంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించి రైతు లోనే శ్రీనివాస్ విద్యుత్ పంపు సెట్‌కు కెపాసిటర్‌ను అమర్చారు. ఈ సందర్భంగా పాలకుర్తి సెక్షన్ ఏడిఏ ఆవిరినేని రణధీర్‌రావుతో కలిసి డి ఈ రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ పంపు సెట్ కు కెపాసిటర్ అమర్చకముందు 10 ఆమ్స్ ఉన్న విద్యుత్, కెపాసిటర్ అమర్చిన తరువాత 7 ఆమ్స్ కు తగ్గిందని తెలిపారు. కెపాసిటర్ అమర్చడంతో 3 ఆమ్స్ విద్యుత్తు ఆదా అయిందని వివరించారు. ప్రతి ఒక్క రైతు కెపాసిటర్లను అమర్చుకొని విద్యుత్ ఆదాకు సహకరించాలని సూచించారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే పొలంబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పొలంబాట లూజు లైన్ల సమస్య పరిష్కారం, మిడిల్ పోల్స్ వేయడం, ట్రాన్స్ఫార్మర్ల వద్ద మసలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భద్రత విషయాలపై రాజీ పడొద్దని, సమస్యలను పరిష్కరించేటప్పుడు విద్యుత్ సరఫరా పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక దష్టి పెట్టాలని, అధికారులను సంప్రదించి విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్న విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని, సొంత నిర్ణయాలతో ఇబ్బందులు పడకూడదని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ రూరల్ ఏఈ బోయిని సత్తయ్య, చెన్నూరు, గూడూరు లైన్ ఇన్స్పెక్టర్ లు కాంతయ్య, రమేష్, లైన్మెన్లు వెంకన్న, సోమనాదం, బాలాజీ, ఏఎల్ఎంలు యాకూబ్, బిక్షపతి తో పాటు రైతులు కసిరబోయిన కష్ణమూర్తి, మారుజోడు సంతోష్, ఏలూరి యాకన్న, గన్న యాకన్న, గన్న నరసింహ, పశులాది రాజు తదితరులు పాల్గొన్నారు.